తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గద్దం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
ఆదివారం
18 ఆగష్టు 2024
సంపుటి : 02
సంచిక : 73
పేజీలు : 10
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## ఫ్యూచర్ సిటీ అభివృద్ధిపై సీఎం సమీక్ష

**-కొత్త హైకోర్టు నుంచి మెట్రో మార్గాల అన్వేషణ**

హైదరాబాద్,
ఫ్యూచర్ సిటీ అభివృద్ధి ప్రణాళికలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి రీజినల్ రింగ్‌రోడ్డు వరకు కనెక్టివిటీ రూట్ మ్యాప్‌ను అధికారులు సీఎంకు వివరించారు. అవుటర్ రింగ్‌రోడ్డు నుంచి రీజినల్ రింగ్‌రోడ్డు వరకు కనెక్టివిటీ ఉండేలా రోడ్ మ్యాప్ తయారు చేయాలని సీఎం సూచించారు. ఫ్యూచర్ సిటీలో రేడియల్ రోడ్స్ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. కొత్త హైకోర్టు నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టు మీదుగా ఫ్యూచర్ సిటీకి మెట్రో మార్గం ప్రణాళికలు చేయాలన్నారు. రోడ్, మెట్రో మార్గాలకు భూసేకరణ ఇతర అంశాలపై అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. త్వరగా పూర్తి స్థాయి ప్రణాళికలు, రూట్ మ్యాప్ సిద్ధం చేసి యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టాలన్నారు.

-మిగతా 2 లో



# కాకరేపుతున్న తెలంగాణ రాజకీయం

**బీఆర్ఎస్ పై కాంగ్రెస్, బీజేపిల దూకుడు**
**పార్టీని దెబ్బతీయడమే లక్ష్యంగా విమర్శలు**
**తెలంగాణలో బీఆర్ఎస్ పని అయిపోయిందంటూ ప్రచారం**
**రెండు పార్టీలు బీఆర్ఎస్ లక్ష్యంగా రాజకీయాలు**
**బీఆర్ఎస్ బలహీనపడితే ఆ స్థానంలో తాము బలపడొచ్చని బీజేపీ లెక్కలు**
**17మంది ఎమ్మెల్యేలను తమ పార్టీలో చేర్చుకునేందుకు సీఎం రేవంత్ సిద్ధం**

తరంగాలు -హైదరాబాద్,
తెలంగాణ రాజకీయం ఆసక్తిరేపుతోంది. పరస్పర విమర్శలు, ఎమ్మెల్యేలు పార్టీలు మారడం వంటివన్నీ ఇప్పుడు బిఆర్ఎస్ ఉనికిని దెబ్బతీసేవిగా ఉన్నాయి. మరోవైపు పార్టీ క్యాడర్‌ను కాపాడుకోవడానికి, శ్రేణుల్లో ఆత్మస్థైర్యం నింపడానికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా శ్రమిస్తున్నారు. సార్వత్రిక ఎన్నికల్లో బీఆర్ఎస్

-మిగతా 2 లో

## దసరా నుంచి స్కిల్ యూనివర్సిటీలో శిక్షణ



**అందుబాటులోకి దాదాపు 20 కోర్సులు**
**ఉన్నతస్థాయి సమీక్షలో సిఎస్ శాంతికుమారి వెల్లడి**

హైదరాబాద్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్ష మేరకు రూపుదిద్దుకున్న యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో

-మిగతా 2 లో



## మట్టి వినాయకులనే పూజించండి

**పర్యావరణ పరిరక్షణకు పాటుపడదాం**
**అధికారులతో చవితి నిమజ్జనం, ఏర్పాట్లపై సమీక్ష**
**లోటుపాట్లు లేకుండా నిర్వహిస్తామని పొన్నం హామీ**

తరంగాలు-హైదరాబాద్,
వినాయక చవితి ఏర్పాట్లపై తెలంగాణ ప్రభుత్వం దృష్టిసారించింది. వినాయక చవితి, వినాయక నిమజ్జనం ఏర్పాట్లపై వివిధ విభాగాల అధినేతలతో రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష నిర్వహించారు. వినాయక చవితి, నిమజ్జనం ఏర్పాట్ల గురించి చర్చించామని మీడియాకు వివరించారు. వినాయక చవితి సందర్భంగా గతంలో లోపాలు జరిగాయని, ఆ లోటుపాట్లు లేకుండా ఈ సారి

-మిగతా 2 లో




# కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్...

- ప్రజల అజ్ఞానాన్ని సొమ్ము చేసుకుంటూ రోగుల జీవితాలతో చెలగాటం...
- కృష్ణ మెడికల్ స్టోర్ పేరుతో ల్యాబ్ నిర్వహిస్తూ ఆర్ఎంపీ డాక్టర్ గా చలామణి....
- ప్రభుత్వ అనుమతులు లేకుండా కొనసాగిస్తున్న షాపులపై చర్యలేవి...?
- ప్రజల ప్రాణాలు పోతేనే స్పందిస్తారా...
- సమాచారం ఇచ్చినా చర్యలు శూన్యమా...
- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడంలో ఆంతర్యమేమిమిటి...?
- జిల్లా కలెక్టర్ స్పందించాలని వేడుకోలు..

తరంగాలు ప్రతినిధి /వర్ధన్నపేట
ప్రజల అజ్ఞానాన్ని సొమ్ము చేసుకుంటూ రోగుల జీవితాలతో కొందరు నకిలీ డాక్టర్లు చెలగాటమాడుతున్నారు. వచ్చిరాని వైద్యం చేసి ప్రజల ప్రాణాలు తీస్తున్నారు. వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో కృష్ణ

-మిగతా 2 లో




## కోల్‌కతా ఘటనపై దేశవ్యాప్తంగా వైద్యుల ఆందోళన

**విధులు బహిష్కరించి నిరసనలు..ధర్నాలు**
**కేవలం ఎమర్జెన్సీ కేసులు మాత్రమే హాజరు**

న్యూఢిల్లీ,
కోల్‌కతాలో జూనియర్ డాక్టర్‌పై హత్యాచారం ఘటన దేశ వ్యాప్తంగా కాకరేపుతోంది. కోల్‌కతాలో జరిగిన ఘటనపై దేశంలో వైద్యులంతా ఏకతాటిపైకి వచ్చారు. గతంలో ఏవైనా ఘటనలు జరిగేటప్పుడు స్వరాష్ట్రంలో మాత్రమే నిరసనలు జరిగేవి. తీవ్రత ఆధారంగా దేశ వ్యాప్తంగా నిరసన గళం వినిపించేది. ప్రస్తుతం కోల్‌కతా ఘటనపై ప్రతి

-మిగతా 2 లో



## 19న సూపర్ మూన్ దర్శనం

**కేవలం అమెరికా వాసులకే అదృష్టం**

న్యూఢిల్లీ, అరుదైన సూపర్ మూన్ 2024 ఆగస్టు 19న కనిపించబోతున్నది. సోమవారం ఈ సంపూర్ణ చంద్రగ్రహణం కనిపించనున్నది. అమెరికాలో సంపూర్ణ చంద్రగ్రహనాన్ని అనేక పేర్లతో పిలుస్తారు. ముఖ్యంగా సూపర్ మూన్, బ్లూమూన్, స్టర్జన్ మూన్ అని రకరకాలుగా పిలుస్తుంటారు. '

-మిగతా 2 లో

# రుణమాఫీపై శ్వేతపత్రం విడుదల చేయాలి

**రుణమాఫీపై తప్పుడు లెక్కలతో బురిడీ**
**గ్రామాల్లో రైతులు తిరగబడుతున్నా చలనం లేదు**
**ఏ గ్రామానికైనా వెళ్లి చర్చించడానికి నేను సిద్ధం**
**పూర్తిస్థాయిలో రుణమాఫీ చేసి రాజీనామా గురించి అడగాలి**
**ఎదురుదాడితో నిజాలు దాచలేరని హరీష్ రావు ఘాటు విమర్శలు**



తరంగాలు-హైదరాబాద్, సీఎం రేవంత్ రెడ్డి తొండి చేయడంలో తోపు.. బూతులు తిట్టడంలో టాప్ అని బీఆర్ఎస్ నాయకుడు హరీశ్‌రావు సెటైర్ వేశారు. ఈ రెండు విషయాల్లో ఆయన్ను కొట్టేవాడు లేరని విమర్శించారు. రుణమాఫీ చేయలేక చేతులెత్తేసినందుకు భేషరతుగా రాజీనామా చేయాలని రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. అలాగే రుణమాఫీపై

-మిగతా 2 లో

## ఫ్యూచర్ సిటీ అభివృద్ధిపై సీఎం సమీక్ష

(మొదటి తరువాయి)

తెలంగాణలో క్రీడా విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. హకీంపేట లేదా గచ్చిబౌలిలో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీకి ప్రతిపాదించారు. స్పోర్ట్స్ మెడిసిన్, స్పోర్ట్స్ సైన్స్ సహా సుమారు డజనుపైగా కోర్సులు ప్రవేశపెట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇటీవల సియోల్‌లో కొరియన్ నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీని సీఎం రేవంత్ రెడ్డి సందర్శించారు. రాష్ట్రంలో స్పోర్ట్స్ యూనివర్సిటీలో భాగస్వామ్యానికి కేఎన్ఎఎస్‌యూ ప్రాథమికంగా అంగీకరించిందని ఈ సందర్భంగా సీఎం తెలిపారు.

## దసరా నుంచి స్కిల్ యూనివర్సిటీలో శిక్షణ

(మొదటి తరువాయి)

దసరా పండగ నుంచి కోర్సులు ప్రారంభిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. స్కిల్ యూనివర్సిటీ ద్వారా దాదాపు 20కోర్సులను అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఆమె వెల్లడించారు. ప్రాథమికంగా ఆరు కోర్సులను ముందుగా ప్రారంభించాలని నిర్ణయించినట్లు సీఎస్ వివరించారు. స్కిల్ యూనివర్సిటీ ప్రారంభం, విధివిధానాలు, కోర్సుల ప్రారంభం తదితర అంశాలపై శనివారం ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించినట్లు సీఎస్ శాంతి కుమారి వెల్లడించారు. ముచ్చర్ల వద్ద కేటాయించిన 57ఎకరాల స్థలంలో స్కిల్ యూనివర్సిటీ నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసిన విషయాన్ని సీఎస్ గుర్తు చేశారు. నిర్మాణ పనులు ముగిసేంతవరకు తాత్కాలిక భవనంలో తరగతులు నిర్వహిస్తామని శాంతి కుమారి తెలిపారు. తరగతులను ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా, నాక్ లేదా నిథమ్ కళాశాలలో నిర్వహిస్తామని ఆమె చెప్పుకొచ్చారు. ఇప్పటికే విశ్వవిద్యాలయం ఛైర్మన్‌గా ఆనంద్ మహీంద్రాను, కో-ఛైర్మన్‌గా శ్రీనివాస సి.రాజును నియమించినట్లు పేర్కొన్నారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో దాదాపు 140కంపెనీలు భాగస్వామ్యం కావడానికి ఆసక్తి చూపుతున్నాయని, దాదాపు 20కోర్సులను ప్రారంభించేం దుకు ప్రణాళికలు రూపొందించినట్లు సీఎస్ శాంతి కుమారి వెల్లడించారు. తొలుత స్కూల్ ఆఫ్ ఈ-కామర్స్, లాజిస్టిక్స్ రిటైల్ విభాగంలో సర్టిఫికెట్, డిఎ÷-లొమా కోర్సులను ప్రారంభిస్తామని సీఎస్ శాంతి కుమారి పేర్కొన్నారు. దేశంలో ప్రముఖ కార్పొరేట్ సంస్థలైన ఎస్బీఐ, ఎన్ఏసీ, డా.రెడ్డి, టీవీఏజీఏ, అదానీ, సీఐఐ కంపెనీలు భాగస్వాములుగా ఉండేందుకు అంగీకరించాయని ఆమె వెల్లడించారు.

## మట్టి వినాయకులనే పూజించండి

(మొదటి తరువాయి)

నిర్వహిస్తామని స్పష్టం చేశారు. బోనాల పండగను ఘనంగా నిర్వహించామని.. అదేవిధంగా వినాయక చవితి పండగ, నిమజ్జనం జరిపిస్తామని వివరించారు. వినాయక చవితి, నిమజ్జనానికి సంబంధించి ప్రజా ప్రతినిధులు, గణేశ్ ఉత్సవ సమితి ప్రతినిధులతో వారం రోజుల్లో సమావేశం అవుతామని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. వినాయక చవితి అంటే గుర్తొచ్చేది ముంబై అని వివరించారు. ఆ తర్వాత హైదరాబాద్‌కు పేరు ఉందన్నారు. హైదరాబాద్ నగర ఇమేజ్ పెంచేలా వినాయక చవితి, నిమజ్జనం జరిగేలా చూస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. వినాయక చవితిలో ప్రజలందరూ భాగస్వామ్యులు అయ్యేలా చేస్తామని వెల్లడించారు. అందరిని కలుపుకొని పండుగను ఘనంగా నిర్వహిస్తామని స్పష్టం చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో అన్ని శాఖల అధికారులతో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేశారు. విగ్రహాల ప్రతిష్టాపన నుంచి నిమజ్జనం వరకు ఎక్కడా ఎలాంటి సమస్యలు ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రి పొన్నం ఆదేశాలు జారీ చేశారు. మండపాలు ఏర్పాటు చేసుకునే వారంతా పోలీసులకు వివరాలు అందచేయాలని సూచించారు. సాధ్యమైనంత వరకు మట్టి విగ్రహాలు పెట్టాలని మండపాల నిర్వాహకులకు మంత్రి సూచనలు చేశారు. హీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ నుంచి మట్టి విగ్రహాల పంపిణీపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరా తీశారు. ఈ సమావేశానికి జీహెచ్ఎంసీ, పోలీస్, వాటర్ వర్క్స్, రెవెన్యూ, ఆర్ అండ్ బి తో పాటు ఇతర శాఖల అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. భాగ్యనగర్ గణెళిష్ ఉత్సవ సమితి, ఖైరతాబాద్ గణెళిష్ ఉత్సవ సమితి సభ్యులు కూడా సమావేశంలో పాల్గొన్నారు. హైదరాబాద్‌లో వినాయక నిమజ్జనం హుస్సేన్ సాగర్‌లో జరుగుతోంది. ఖైరతాబాద్ మహా గణపతి సహా ఇతర వినాయకుల నిమజ్జనం ఇక్కడే చేస్తుంటారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో భారీ గణనాథులను రూపొందిస్తారు.

## 19న సూపర్ మూన్ దర్శనం

(మొదటి తరువాయి)



సూపర్’ అనేది చంద్రుడి భ్రమణాన్ని సూచిస్తుంది. ఈ నెలలో చంద్రుడు భూమికి కాస్త దగ్గరగా రాబోతున్నాడు. అప్పుడు కాస్త పెద్దగా, ప్రకాశవంతంగా కనిపించనున్నాడు. భారీ ఖగోళ విశేషం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్న వారందరికీ ఇదో శుభవార్త. ఇంతకు ముందు నివేదించినట్లుగా, ఈ సంవత్సరం మనం వరుసగా నాలుగు సూపర్‌మూన్‌లను చూస్తాము. నాలుగింటిలో మొదటిది ఆగస్టు 19న సోమవారం మధ్యాహ్నం 2:26 ఖఓ ఇఆ÷ుకి (సుమారు 12:00 ంఓ ఎ÷ు) కనిపించనున్నది. నాసా ప్రకారం, చంద్రుడు భూమికి 90 శాతం దగ్గరగా ఉన్నప్పుడు సూపర్‌మూన్ సంభవిస్తుంది. సూపర్‌మూన్ అనే పదాన్ని ఖగోళ శాస్త్రవేత్త రిచర్డ్ నోల్లే 1979లో ఉపయోగించారు. ఫుల్ సూపర్‌మూన్‌లు సంవత్సరంలో ప్రకాశవంతమైన , అతిపెద్ద పౌర్ణమిగా ప్రసిద్ధి చెందాయి. ఇది సాధారణ చంద్రుని కంటే 30 శాతం ప్రకాశవంతంగా , 14 శాతం పెద్దదిగా కనిపిస్తుంది.

# కాకరేపుతున్న తెలంగాణ రాజకీయం

(మొదటి తరువాయి)

ఘోర పరాజయం తర్వాత.. సీనియర్ నేతలు ఆ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరడం, కొందరు ఎమ్మెల్యేలు సైతం హస్తం గూటికి చేరడంతో తెలంగాణలో బీఆర్ఎస్ పని అయిపోయిందంటూ ప్రచారం జరుగుతోంది. కాంగ్రెస్, బీజేపీ మాత్రం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను తమ పార్టీలో చేర్చుకోవడానికి సంప్రదింపులు జరుపుతున్నాయి. ఈ రెండు పార్టీలు కూడా బిఆర్ఎస్ లక్ష్యంగా రాజకీయాలు నడుపుతున్నాయి. ప్రస్తుతం బీఆర్ఎస్ తెలంగాణలో కొంత బలహీనపడుతోంది. వాస్తవానికి బీఆర్ఎస్ బలహీనపడితే ఆ స్థానంలో తాము బలపడొచ్చని బీజేపీ లెక్కలు కడుతోంది. ఈ క్రమంలో బీఆర్ఎస్ బీజేపీలో విలీనం ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ ప్రచారం ద్వారా బీజేపీ అంటే ఇష్టంలేని బీఆర్ఎస్ నేతలను తమ గూటికి తెచ్చుకోవడం కోసమే రేవంత్ ఈ వ్యాఖ్యలు చేశారా లేదా నిజంగానే విలీనానికి సంబంధించి బీజేపీ, బీఆర్ఎస్ పెద్దల మధ్య చర్చలు జరిగాయా అనే విషయంలో మాత్రం క్లారిటీ రావడంలేదు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బీజేపీ సీనియర్ నేత, కేంద్ర మంత్రి బండి సంజయ్ కౌంటర్ ఇచ్చారు. త్వరలోనే కాంగ్రెస్‌లో బీఆర్ఎస్ విలీనం అవుతుందని, కేసీఆర్‌కు ఏఐసీసీ పదవి, కేటీఆర్‌కు పీసీసీ చీఫ్, హరీష్‌కు మంత్రి పదవి, కవితకు ఎంపీ పదవి ఇస్తారన్నారు. బీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకునే ఖర్మ తమకు లేదన్నారు. కేవలం రేవంత్ వ్యాఖ్యలపై కౌంటర్ ఇచ్చేందుకు మాత్రమే బండి సంజయ్ ఈ వ్యాఖ్యలు చేసి ఉంటారనే చర్చ జరుగుతోంది. ఓవైపు కాంగ్రెస్, మరోవైపు బీజేపీ.. బీఆర్ఎస్‌ను టార్గెట్ చేస్తున్న నేపథ్యంలో గులాబీ బాస్ కెసిఆర్ ఎలా స్పందిస్తారనేది ఆసక్తి రేపుతోంది. ఇప్పటికే 9మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరారు. మొత్తం 26మందిని చేర్చుకుంటే బీఆర్ఎస్ శాసనసభ పక్షం కాంగ్రెస్‌లో విలీనమైనట్లవుతుంది. దీంతో మరో 17మంది ఎమ్మెల్యేలను తమ పార్టీలో చేర్చుకునేందుకు సీఎం రేవంత్ రెడ్డి వ్యూహం సిద్ధం చేశారు. ఇదే సమయంలో బీజేపీలో చేరేందుకు కొందరు ఎమ్మెల్యేలు ఆసక్తి చూపిస్తున్నా.. రాజీనామా చేసి ఉప ఎన్నికల్లో బీజేపీ తరపున పోటీచేయాలని షరతులు పెట్టడంతో ఆచితూచి వ్యవహరిస్తున్నారని సమాచారం. ఎమ్మెల్యే చేరికల అంశం ఓవైపు కొనసాగుతుండగానే బీఆర్ఎస్ బీజేపీలో విలీనం అవుతుందంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర కలకలం రేపుతున్నాయి. రేవంత్ రెడ్డి పక్కా సమాచారంతోనే ఈ వ్యాఖ్యలు చేశారా.. లేదంటే వ్యూహంలో భాగంగా ఈ వ్యాఖ్యలు చేశారా అనేది తెలియాల్సి ఉంది. ఓవైపు బీజేపీలో బీఆర్ఎస్ విలీనం అవుతుందని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించిన కొద్దిసేపటికే కాంగ్రెస్‌లో బీఆర్ఎస్ విలీనం అవుతుందంటూ కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ మరో బాంబు పేల్చారు. బండి సంజయ్ రేవంత్‌రెడ్డికి కౌంటర్ ఇచ్చేందుకే ఈ వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది. రేవంత్, సంజయ్ పోటాపోటీగా స్టేట్‌మెంట్లపై బీఆర్ఎస్ నేతలు నోరు మెదపడం లేదు. తాము ఏ పార్టీలో విలీనం కాబోమని.. ఒంటరిగానే బీఆర్ఎస్ ముందుకెళ్తోందని కేటీఆర్ ఇటీవల ప్రకటించారు. అయినప్పటికీ రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు మాత్రం రాజకీయ దుమారాన్ని రేపుతున్నాయి. బీఆర్ఎస్ బీజేపీలో విలీనమవుతుందంటూనే.. కేసీఆర్‌కు గవర్నర్ అవుతారని, హరీశ్‌రావును అసెంబ్లీలో ప్రతిపక్షనేతగా ఎన్నుకుని.. కేటీఆర్‌కు కేంద్రమంత్రి పదవి ఇస్తారని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. కవితకు బెయిల్ రావడంతో పాటు ఆమెను రాజ్యసభకు పంపిస్తారని రేవంత్ రెడ్డి చెప్పారు. నిజంగా బీఆర్ఎస్ బీజేపీలో విలీనమవుతుందా అనే విషయంలోనే అనేక అనుమానాలు కలుగుతున్నాయి.

# కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్...





(మొదటి తరువాయి)

మెడికల్ స్టోర్ పేరుతో... ప్రభుత్వ అనుమతులు లేకుండా మెడికల్ ల్యాబ్ నిర్వహించడంతోపాటు అడిగే వారు ఆపేవారు ఎవరూ లేకపోవడంతో ఆర్ఎంపీ డాక్టర్ గా చలామణి అవుతున్నాడు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడం ల్యాబ్ లోనే ఒక బెడ్ ఏర్పాటుచేసి సెలైన్లు పెట్టడంతో పాటు ఇంజక్షన్లు కూడా వేస్తున్నాడని స్థానికులు ఆరోపిస్తున్నారు.అయితే ఈ తతంగామంతా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు తెలిసినా... పత్రికల్లో వార్తా కథనాలు ప్రచురితమైన అధికారులు స్పందించకపోవడం పై ఆంతర్యం ఏమిటని పట్టణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు....?

ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న ల్యాబ్,ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్...**

ప్రభుత్వ అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న మెడికల్ ల్యాబ్ లు, ఫార్మసీలు, ఆసుపత్రులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని శుక్రవారం వరంగల్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధికారులను ఆదేశించారు.అయితే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు మాత్రం తమకేమీ తెలియదన్నట్లు నిమ్మకు నిరీతినట్లు వ్యవహరించడంపై సర్వత్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి.ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ల్యాబ్ లు, ఆస్పత్రులు నిర్వహిస్తున్న వారిపై సమాచారం ఇచ్చినా కూడా చర్యలు తీసుకోకపోవడం గమనార్హం.

**ప్రజల ప్రాణాలు పోతేనే స్పందిస్తారా...**

వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో గత మూడు నెలల క్రితం ఆర్ఎంపీ డాక్టర్ వేసిన ఇంజక్షన్లు వికటించి పట్టణ కేంద్రానికి చెందిన కత్తి నవీన్ అనే 26 సంవత్సరాల యువకుడు మృతి చెందాడు. అయితే ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు మాత్రమే అధికారులు హడావిడి చేస్తున్నారు. తరువాత ఎలాంటి తనిఖీలు చేయకపోవడంతో ప్రభుత్వ అనుమతులు లేకుండా మెడికల్ ల్యాబ్ లు, ఆసుపత్రులు కొనసాగిస్తున్నారు.

**-జిల్లా కలెక్టర్ స్పందించాలని వేడుకలు....**

అవసరం లేకున్నా ధనార్జనే ధ్యేయంగా మూత్ర, రక్త పరీక్షలు చేస్తూ... ఆర్ఎంపీ ముసుగులో అధిక మోతాదులో యాంటీబెటిక్ మందులు ఇస్తూ.. సెలైన్లు, ఇంజక్షన్లు వేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వారిపై జిల్లా కలెక్టర్ స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు వేడుకుంటున్నారు.

## కోల్‌కతా ఘటనపై దేశవ్యాప్తంగా వైద్యుల ఆందోళన

(మొదటి తరువాయి)

ఒక్కరూ న్యాయం కోసం నినదిస్తున్నారు. దేశంలో వైద్యులంతా ఐక్యమై రోడ్డెక్కారు. ముందు తమ ప్రాణాలకు రక్షణ కల్పిస్తే.. తాము రోగుల ప్రాణాలు కాపాడతామంటూ వైద్యులు నినదిస్తున్నారు. మరోవైపు పార్టీలకు అతీతంగా అన్ని రాజకీయ పక్షాలు వైద్య విద్యార్థినికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాయి. ఓవైపు సీబీఐ విచారణ కొనసాగుతుండగా.. త్వరగా విచారణ పూర్తిచేసి..నిందితులను కఠినంగా శిక్షించాలంటూ పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ సైతం నిరసనల్లో పాల్గొన్నారు. మమతా బెనర్జీ రాజీనామా చేయాలని పశ్చిమబెంగాల్ బీజేపీ నేతలు డిమాండ్ చేస్తున్నారు.మరోవైపు ఈ ఘటనలో నిందితులందరిని తక్షణమే అరెస్ట్ చేయాలనే డిమాండ్ వినిపిస్తోంది. జూనియర్ డాక్టర్‌పై హత్యాచారం కేసులో ఆసుపత్రిలోని కొందరు వైద్యులు, సిబ్బంది పాత్ర ఉందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కోల్‌కతాలో జూనియర్ డాక్టర్ ఘటనపై తెలుగు రాష్ట్రాల్లో వైద్యులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. కోల్‌కతాలో జూనియర్ డాక్టర్ అత్యాచార ఘటన దేశవ్యాప్తంగా కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఈ ఘటనను నిరసిస్తూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ), ఫ్యాకల్టీ అసోసియేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ దేశశ్యాప్తంగా నిరసనకు పిలుపునిచ్చింది. దేశవ్యాప్తంగా శనివారం 24 గంటలపాటు వైద్య సేవల బంద్ చేయాలని నిర్ణయించాయి వైద్య సంఘాలు. అత్యవసర సేవలు మినహా అన్ని ఆరోగ్య సేవలు, సాధారణ సేవలు శస్త్రచికిత్సలు శనివారంఉదయం 6 నుండి ఆదివారం ఉదయం 6 గంటల వరకు నిలిపివేస్తున్నట్లు తెలిపింది. డాక్టర్లు కేవలం ఎమర్జెన్సీ కేసులను మాత్రమే అటెండ్ అవ్వాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వెల్లడించింది. ఐఎంఏ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా వైద్యుల ఆందోళనలు కొనసాగుతున్నాయి. ఓపీ సేవలు నిలిచిపోయాయి. ఈ సమ్మెకు దేశవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ వైద్యులు, మెడికల్ సిబ్బంది సైతం తమ సంఘీభావం ప్రకటించి ఓపీ సేవలను నిలిపివేశారు.ఈ క్రమంలో ఓపీ సేవలు నిలిచిపోవటంతో దేశవ్యాప్తంగా రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నిరసన ద్వారా వైద్యులు పలు డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచుతున్నారు

## రుణమాఫీపై శ్వేతపత్రం విడుదల చేయాలి

(మొదటి తరువాయి)

శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రుణమాఫీపై ఎక్కడైనా చర్చకు సిద్ధమని అన్నారు. తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ..రుణమాఫీ కాలేదని పత్రికల్లో వార్తలు వస్తున్నాయని.. రైతులు ధర్నా చేస్తున్నారని.. ప్రధాన ప్రతిపక్షంగా తాము సాక్ష్యాలతో చెబుతున్నామని హరీశ్‌రావు అన్నారు. ఇంత జరుగుతున్నా కళ్లు, చెవులు, నోరులేనట్టుగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం వ్యవహరిస్తుందని మండపడ్డారు. ఇవాళ రాష్ట్రంలో చూస్తే హాస్టళ్లలో ఎలుకలు కొరుకుతున్నాయి.. డెంగ్యూ, మలేరియాతో ఆస్పత్రుల్లో మంచాలు దొరకట్లేవు.. పల్లెల్లో పారిశుద్ధ్యం పడకెక్కిందని అన్నారు. చోర్ ఉల్టా కొత్వాల్‌కే డాంటే అన్నట్టుగా తానే రాజీనామా చేయాలని రేవంత్ రెడ్డి డిమాండ్ చేస్తున్నారని విమర్శించారు. రుణమాఫీలో కోత.. మాటలేమో రోత అన్నట్టుగా రేవంత్ రెడ్డి వైఖరి ఉందన్నారు. బూతులు తిడితే రైతు రుణమాఫీ పూర్తవుతుందా? అని ప్రశ్నించారు. రంకెలు వేస్తే అంకెలు మారిపోవని, అబద్దాలు నిజమైపోవని తెలిపారు. పాలకుడిగా రేవంత్ రెడ్డి పాపాలు మూటగట్టుకున్నాడని హరీశ్‌రావు విమర్శించారు. రైతులకు తీరని ద్రోహం చేశావు.. దేవుళ్లకు తీరని అపచారం చేశావని మండిపడ్డారు. దేవుళ్ల మీద ఒట్టు పెట్టి, మాట తప్పిన పాపం ఊరికే పోదని అన్నారు. రేవంత్ రెడ్డి ఎంతసేపు తనను వ్యక్తిగతంగా నిందించే ప్రయత్నం చేస్తున్నారని హరీశ్‌రావు మండిపడ్డారు. కొడంగల్‌లో ఓడిపోలేదా? రాజకీయ సన్యాసం తీసుకున్నావా? అని నిలదీశారు. ప్రజల కోసం,తెలంగాణ రాష్ట్రం కోసం రెండుసార్లు ఎమ్మెల్యే పదవికి, ఒకసారి మంత్రి పదవికి తమ నాయకుడు కేసీఆర్ చెబితే రాజీనామా చేసిన చరిత్ర తమకు, బీఆర్ఎస్‌కు పార్టీకి ఉన్నదని హరీశ్‌రావు తెలిపారు. చంద్రబాబు సంకల జొర్రి, రైఫిల్ పట్టుకుని తెలంగాణ ప్రజల మీదకు బయల్దేరిన చరిత్ర నీది అని మండిపడ్డారు. అదే తెలంగాణ ప్రజల కోసం రాజీనామా చేసిన చరిత్ర నాది అని అన్నారు. రుణమాఫీ చేసినా.. రాజీనామా చేయాలని రేవంత్ రెడ్డి రంకెలు వేస్తున్నారని మండిపడ్డారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL / 2022 / 83463

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వారోత్సవాలు జయప్రదం చేద్దాం

**-మోకు దెబ్బ జిల్లా అధ్యక్షుడు గుల్లపల్లి వెంకటేశ్ గౌడ్**



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** నేడు ఆదివారం రోజు నుండి శనివారం రోజు వరకు(ఈ నెల 18 నుండి 24 వరకు)జరిగే శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వారోత్సవాలను జయప్రదం చేయాలని గౌడ జన హక్కుల పోరాట సమితి ( మోకు దెబ్బ ) జిల్లా అధ్యక్షుడు గుల్లపల్లి వెంకటేశ్ గౌడ్ పిలుపునిచ్చారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలోనీ టీ ఎన్ జి ఓ భవన్ లో గౌడజన హక్కుల పోరాట సమితి ( మోకు దెబ్బ ) జిల్లా అధ్యక్షులు గుల్లపల్లి వెంకటేశ్ గౌడ్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఈ సమావేశంలో పలు తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ నెల 18 నుండి 25 వరకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374వ జయంతి వారోత్సవాలను దేశవ్యాప్తంగా గ్రామ గ్రామాన ఎస్సీ, ఎస్ టి, బిసి, మైనార్టీ ప్రజలను కలుపుకోని విగ్రహాలు ఉన్నా వద్ద విగ్రహలకు లేని వద్ద పాపన్న గౌడ్ చిత్రపటాలను పెట్టి పూలమాలలు వేసి నివాళులు అర్పించి పాపన్న గౌడ్ చరిత్రను ప్రజలకు తెలియజేస్తూ జయప్రదం చేయాలని కోరారు. ప్రతి మండల కేంద్రాల్లో మహాసభలను నిర్వహించాలని పిలుపునిచ్చారు. తెలంగాణలోని అన్ని జిల్లాలలో ( మోకు దెబ్బ ) నిర్మాణాన్ని చేపట్టి కొత్త నాయకత్వాన్ని చేర్చుకొని వారికి బాధ్యతలు ఇచ్చి రాష్ట్రంలో బలమైన సంఘంగా తీర్చి దిద్దుతాం అన్నారు. ఈ కార్యక్రమంలో దూడల వీరస్వామి గౌడ్, ములుగురి యాకన్న గౌడ్, గుడిశాల రాజు గౌడ్, మొరిగాడి శ్రీనివాస్, మరిగాడి ఉప్పలయ్య గౌడ్, దూడల లక్ష్మయ్య గౌడ్, దూడల సిద్ధయ్య గౌడ్, మొగులగాని అంజనేయులు గౌడ్, గడ్డమీద బిక్షపతి గౌడ్, దూడల సంతోష్ గౌడ్, దూడల శ్రీధర్ గౌడ్, దూడల వేణు గౌడ్, దూడల శ్రీను గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రక్షబంధన్ ప్రాముఖ్యిత

**-వివరించిన విభాగ్ ప్రచారక్ సత్యనారాయణ**





**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల,బీచ్ మోహల్లలో శనివారం రోజు రక్షా బంధన్ ఉత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులు ఒకరికొకరు రక్షలు కట్టుకొని మిఠాయిలు పంచుకున్నారు. పిల్లలను ఉద్దేశించి నల్గొండ విభాగ్ ప్రచారక్ సత్యనారాయణ విద్యార్థులకు రక్షా బంధన్ ప్రాముఖ్యతను చక్కగా వివరించి నువ్వు నాకు రక్షా నేను నీకు రక్షా మనమంతా కలిసి మన దేశానికి ధర్మానికి రక్షగా వుండాలని, తద్వారా మనమంతా సుఖ సంతోషాలతో వుంటామని వివరించారు.

# దండోరా దళపతిని ఘనంగా సన్మానించిన ఇంజ మహేష్ మాదిగ



**తరంగాలు, ఆలేరు ఆర్సీ** గత 30 సంవత్సరాలుగా, మాదిగజాతి, ఎస్సీ ఉపకులాల హక్కుల సాధన కోసం, దండోరా( ఎమ్మార్పీఎస్) ఉద్యమాన్ని స్థాపించి అనేక కుల సంఘాలకు దిక్సూచిగా నిలిచి ఆత్మగౌరవ ఉద్యమాలు నిర్మించి, గుండె జబ్బుల వికలాంగుల వృద్ధుల వితంతు అనాధల కోసం అనేక మహనీయ పోరాటాలు చేసిన గొప్ప మానవతావాది చిరకాల ఆకాంక్ష అయిన, ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సుప్రీంకోర్టు ద్వారా సాధించిన మాదిగల మహాత్ముడు.వర్గీకరణ సాధించి హైదరాబాద్ గడ్డపైన అడుగుపెట్టిన దండోరా దళపతి, మాదిగల సూర్యుడు మందకృష్ణ మాదిగని హైదరాబాదులో డిడి కాలనీలో ఎంఈఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జ్ ఇంజ మహేష్ మాదిగ శాలువా కప్పి పూల బొకేతో అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# జూనియర్ వైద్యురాలిపై అత్యాచారం హత్యా ఘటనకు పాలుపడిన వారిని కఠినంగా శిక్షించాలి



వంగ శ్రీనివాస్



అంబటి రాజయ్య

**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షులు వంగ శ్రీనివాస్ , మండల ప్రధాన కార్యదర్శి అంబటి రాజయ్య విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని కోల్ కతాలో గల ఆర్ జి కార్ వైద్యశాలలో జూనియర్ వైద్యురాలు పైన జరిగిన అత్యాచార , హత్య ఘటనను సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం ఆత్మకూరు(ఎం)మండలం తరుపున చనిపోయిన జూనియర్ డాక్టర్ కి సంతాపం తెలుపుతూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు . నిందితులు ఎంతటి వారైనా ప్రభుత్వం వారిని కఠినంగా శిక్షించాలని విజ్ఞప్తి చేశారు . వైద్యులకు రక్షణ లేకపోతే ప్రజల ప్రాణాలను ఎట్లా కాపాడాలని అన్నారు . ఎంతో ఉజ్వల భవిష్యత్ ఉన్న జూనియర్ వైద్యురాలిపై కామాంధులు అత్యాచారం చేసి పాశవికంగా హత్య చేయడం సభ్య సమాజం సిగ్గుపడాల్సిన విషయమన్నారు . సమస్య ఏ రాష్ట్రం అయిన అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలు , కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి నిందితులకు వేసే శిక్ష ఇలాంటి పనులు చేసే వారికి గుణపాఠం వచ్చేలా శిక్ష వేయాలని కోరారు . ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వారి పిలుపుతో వారికి సంపూర్ణ మద్దతు ఇస్తూ నిందితులకు శిక్ష పడేదాక కలిసే పోరాటం చేస్తామని అన్నారు . భవిష్యత్తులో వైద్యుల జోలికి రాకుండా కొత్త చట్టాలు తేవాలని కేంద్రాన్ని కోరారు.

# ఆగస్టు 21న పొంగులేటి ఉచిత కోచింగ్ క్యాంప్ ప్రారంభం



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం రూరల్ :** పాలేరు నియోజకవర్గంలోని నిరుద్యోగ అభ్యర్థులను రానున్న పోటీపరీక్షలకు సన్నద్ధం చేసే ఉద్దేశ్యంతో రైట్ ఛాయిస్ అకాడమీ చైర్మన్ మెండెం కిరణ్ కుమార్ సహకారంతో ఏర్పాటు చేస్తున్న పొంగులేటి శ్రీనన్న ఉచిత కోచింగ్ క్యాంప్ ను ఈ నెల 21న బుధవారం ప్రారంభిస్తున్నట్లు పొంగులేటి కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఉచిత కోచింగ్ క్యాంప్ కు సంబంధించిన గోడపత్రికను.. క్యాంపు కార్యాలయంలో రైట్ ఛాయిస్ చైర్మన్ మెండెం కిరణ్ తో కలిసి శనివారం ఆవిష్కరించారు. ఖమ్మం రూరల్ మండలం సత్యనారాయణపురం బైపాస్ రోడ్ లో ఉన్న రామ్ లీలా ఫంక్షన్ హాల్ లో ఆగస్ట్ 21న ఉదయం 9గంటలకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా కోచింగ్ క్యాంప్ ప్రారంభమౌతుందని తెలియజేశారు. ఇంకా పేరు నమోదు చేసుకోని అభ్యర్థులు ఎవరైనా ఉంటే 8985096699 ఫోన్ నెంబర్ కు వాట్సప్ లో తమ పేరు, ఫోన్ నెంబర్, గ్రామం, మండలం వివరాలను నమోదు చేసుకోవాలని దయాకర్ రెడ్డి కోరారు.

# ట్రాఫిక్ ఎస్ఐ గా బాధ్యతలు స్వీకరించిన నాగేశ్వరరావు



**తరంగాలు న్యూస్- మహబూబాబాద్** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ ఎస్ఐ గా నాగేశ్వరరావు బాధ్యతలు స్వీకరించి మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ ఐపీఎస్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.

# బొత్త ఫౌండేషన్ ద్వారా మృతుని కుటుంబానికి బియ్యం అందజేత



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామానికి చెందిన బొత్త వెంకటేష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల పార్టీ ఉపాధ్యక్షుడు బొత్త రాములు సమక్షంలో బియ్యం అందజేసారు. గంధమల్ల గ్రామానికి చెందిన గడిపె నర్సయ్య మరణించడంతో వారి కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆలేటి శ్రీశైలం, శాగ రాములు, కిషన్, సత్తయ్య, బాల్ రాజు, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# రహీంఖాన్ పేట,కూరెళ్ళ స్టేజీల వద్ద అన్ని డిపోల బస్సులు ఆపాలి



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలోని రహీంఖాన్ పేట , కూరెల్ల స్టేజీల వద్ద అన్ని డిపోల బస్సులను ఆపాలని ఆలేరు నియోజకవర్గం శాసనసభ సభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకి సిపిఐ ఆత్మకూరు(ఎం) మండల సమితి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేయడం జరిగింది. రహీంఖాన్ పేట కూడలి వద్ద దాదాపు పది గ్రామాల ప్రజలు రహీంఖాన్ పేట, తుక్కాపురం, పోతిరెడ్డిపల్లి , పుల్లాయిగూడెం, ఖప్రాయపల్లి, టీ రేపాక, మోదుగుబావిగూడెం, రాఘవాపురం మొదలైన గ్రామాల నుండి ప్రజలు వచ్చి స్టేజి వద్ద బస్ ఎక్కాలి కావున బస్సు ఆపకపోవడం వల్ల సుదూర ప్రాంతాలకు వెళ్ళవలసిన ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని , అదేవిధంగా ఈ ప్రాంత రైతాంగానికి బునాదిగాని కాలువను సత్వరమే పూర్తి చేసి సాగునీటిని అందించాలని భారత కమ్యూనిస్టు పార్టీ ఆత్మకూరు(ఎం) మండలం సమితి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ విషయంపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సంబంధిత మంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కారం అయ్యే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు, సిపిఐ మండల కార్యదర్శి మారుపాక వెంకటేశం, మండల కార్యవర్గ సభ్యులు జల్ది రాములు, మరుపాక అంజయ్య , కల్వల నరసయ్య ,ఎండీ నయీం తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ పై అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

**-పట్టణ బీసీ సంఘం అధ్యక్షులు సిద్ధం రాజు ముదిరాజ్**



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి:** మహిళా డాక్టర్ పై అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని మిర్యాలగూడ పట్టణ బీసీ సంఘం అధ్యక్షులు సిద్ధం రాజు ముదిరాజ్ అన్నారు. శనివారం ఆయన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ కొలకత్తా లోని ఆర్జె మెడికల్ కాలేజీలో మహిళా డాక్టర్ అత్యాచారం, హత్య బాధాకరమని అన్నారు.ఈ కేసు దర్యాప్తులో మమతా బెనర్జీ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహించిందన్నారు.కేసును సిబిఐ కి బదిలీ చేయడానికి చాలా రోజులు ఆలస్యం చేశారని దీనికి కారకులైన వారికి వెంటనే ఉరి శిక్ష వెయ్యాలని డిమాండ్ చేశారు.

# నేడే సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజు జయంతి

**-పాపన్న విగ్రహనికి పూలమాల వేసి నివాళులు అర్పించనున్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**




**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** బలహీన వర్గాలకు చెందిన సాధారణ పౌరుడు అణగారిన వర్గాలను చేరదీసి గెరిల్లా యుద్ధ తంత్రముతో అనేక కోటలను స్వాధీనం చేసుకొని ఏడు నెలల పాటు గోల్కొండ రాజ్యాన్ని పాలించిన గొప్ప యోధుడు.ఎంతో మందికి స్ఫూర్తిదాయకమైన వ్యక్తిత్వం కలిగిన పాపన్న జయంతి సందర్భంగా యాదగిరిగుట్ట గౌడ సత్రం దగ్గర ఉన్న సర్వాయి పాపన్న గౌడ్ మహారాజు విగ్రహనికి (తేదీ:18-08-2024 ,ఉదయం:9-00 గంటలకు)నేడు ఆదివారం రోజున ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య పూలమాల వేసి నివాళులు అర్పిస్తారు. అందువలన యాదగిరిగుట్ట పట్టణ మండల బహుజన కులస్తులు, గౌడ కులస్తులు మరియు పార్టీ నాయకులు ఉదయం:9-00 గంటల వరకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజు విగ్రహం వద్దకు చేరుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బహుజన కులాల ఐక్య వేదిక ఒక ప్రకటనలో తెలిపారు.

# వైద్యురాలిపై లైంగికదాడిని ఖండిస్తున్నాం

**-పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద నిరసన తెలిపిన వైద్యులు**



**పినపాక /తరంగాలు**
కలకత్తా ఆర్జికేఏఆర్ ప్రభుత్వ ఆసుపత్రి, ప్రభుత్వ మెడికల్ కాలేజీలో మహిళా (పీజీ ఇన్ పాల్మొనరీ డిపార్ట్మెంట్ )పీజీ వైద్యురాలి పై జరిగిన అత్యాచారం, హత్యను తీవ్రంగా ఖండిస్తున్నామని పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం పినపాక మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి నుండి వైద్యులు, సిబ్బంది ర్యాలీ నిర్వహించి మానవహారంతో నిరసన వ్యక్తం చేశారు. నిందితుల్ని కఠినంగా శిక్షించాలని, వైద్యులకు తగిన రక్షణ కల్పించాలని కోరుతూ నినాదాలు చేశారు. దేశవ్యాప్తంగా సమ్మె చేస్తున్న ఇండియన్ మెడికల్ అసోసియేషన్, ఎస్ఆర్డిఎ, జూడ సంఘాల సమ్మెకు పూర్తి మద్దతు ప్రకటిస్తున్నామన్నారు. ఆదివారం తెలంగాణ ప్రభుత్వ వైద్యులందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ హాస్పిటల్స్ కు వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిరసన ప్రదర్శన చేయగలరని సంఘం నాయకులు సూచించారు. ఈ కార్యక్రమంలో పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# హత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలి

**-సిపిఐ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**
కోల్కత్తా నగరంలో విధులు నిర్వహిస్తున్న జూనియర్ వైద్యురాలిని సభ్య సమాజం తలదించుకునే రీతిలో అత్యంత క్రూరంగా హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. జూనియర్ వైద్యురాలి హంతకులను కఠినంగా శిక్షించాలని -డిమాండ్ చేస్తూ శనివారం సాయంత్రం మయూరిసెంటర్లో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా జితేందర్రెడ్డి మాట్లాడుతూ ఇటీవల కాలంలో వైద్యుల పై ముఖ్యంగా మహిళా వైద్యులపై అత్యాచారాలు, హత్యలు జరుగుతున్నాయని తక్షణం చర్యలు తీసుకోవడంలో పాలక వర్గాలు విఫలం అవుతున్నాయన్నారు. వరుస దాడులను-దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక భద్రతను అన్ని ఆసుపత్రులలో ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కోల్కత్తా -వైద్య విద్యార్థిని కుటుంబాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని భవిష్యత్తులో మహిళలపై అత్యాచారానికి పాల్పడేందుకు జంకే రీతిలో శిక్షలు అమలు చేయాలన్నారు. ఫాస్ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేసి సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తాటి వెంకటేశ్వరరావు, రావి శివరామకృష్ణ, తోట రామాంజనేయులు, మేకల శ్రీనివాసరావు, జిల్లా సమితి సభ్యులు గాదె లక్ష్మి నారాయణ, -ఏనుగు గాంధీ, నానబాల రామకృష్ణ, ఇటికాల రామకృష్ణ, యానాలి సాంబశివారెడ్డి, బోడా వీరన్న, తాటి నిర్మల, నూనెశశిధర్, జ్వాలా నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాపిత వైద్యుల సమ్మెకు సిపిఐ మద్దతు

**-సిపిఐ ధనుంజయ నాయుడు**



**తరంగాలు /హుజూర్ నగర్ ప్రతినిధి**
కోల్ కతాలోని ఆర్ జి కర్ ఆసుపత్రిలో జూనియర్ మహిళా డాక్టర్ పై జరిగిన దారుణ0 పై ఆ0దోళన చేస్తున్న వైద్యులకు సిపిఐ తన సంపూర్ణ మద్దతు ఇస్తుందని సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు తెలియజేశారు శనివారం నాడు ఆయన పాలకవీడు మండల కేంద్రంలో మండల సిపిఐ కార్యదర్శి ముల్ల జానయ్య, నేరేడుచర్ల మండల సిపిఐ కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యుడు కత్తి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ......

బాధితురాలికి న్యాయం చేయాలని చనిపోయిన వైద్యురాలి కుటుంబానికి తగిన నష్టపరిహారం అందించాలని ఈ విషయంలో సత్వరమే న్యాయం జరగాలని, నిందితులను కాపాడేందుకు మమతా బెనర్జీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని సాక్ష్యాలను ధ్వంసం చేసేందుకు ఆసుపత్రిని ధ్వంసం చేశారని ఆయన ఆరోపించారు.రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం వల్లనే ఈ హింసకాండ జరిగిందని సాక్షాత్తు ఆ రాష్ట్ర హైకోర్టు వ్యాఖ్యానించిందని ఆసుపత్రి వద్ద 7000 మంది గుమి కూడితే పోలీసు ఇంటలిజెన్స్ కు ఈ విషయం తెలియదని ఎలా అనుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగ వైఫల్యం వల్లనే ఆసుపత్రి పై దాడి జరిగిందని ఆయన అభిప్రాయపడ్డారు.సభ్య సమాజం తలదించుకునేలా జుగుప్సాకరమైన పని చేసిన నరరూప రాక్షసులను ఉరితీయాలని ప్రజల ప్రాణాలు రక్షించే వైద్యుల మానప్రాణాలకే రక్షణ లేకుండా ఎలా అని ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి నిందితులకు వెంటనే శిక్ష పడేలా చర్యలు చేపట్టాలని కోల్కత్తా తరహా సంఘటనలు తెలంగాణలో జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం తగు ముందస్తు చర్యలు చేపట్టాలని రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యులకు, నర్సింగ్ ఆఫీసర్లకు, వైద్య సిబ్బందికి భద్రత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

# యూత్ ఫర్ సేవా ఆద్వర్యంలో దుస్తులు పంపిణీ




**పినపాక,/తరంగాలు**
పినపాక మండల పరిధిలోని సుందరయ్యనగర్, టి. కొత్తగూడెం గ్రామాలలోని బడి పిల్లలకు యూత్ ఫర్ సేవా ఆద్వర్యంలో శనివారం నాడు దుస్తులు, బ్యాగులు, నోట్ బుక్స్, పలకలు అందజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ పినపాక మండలాధ్యక్షుడు ధూళిపూడి శివప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సమాజ సేవా కార్యక్రమంలో బాగంగా బడి పిల్లలకు దుస్తులు , బ్యాగులు, పుస్తకాలు వంటి సామాగ్రిని అందజేసిన యూత్ ఫర్ సేవా సభ్యులను అభినందించారు.యువతరం దేశభక్తిలోను , సేవా గుణంలోనూ ముందుండాలన్నారు. యువత రాజకీయాల్లోకి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యూత్ ఫర్ సేవా కోఆర్డినేటర్ పొలాస మల్లికార్జున్, పోదుల రాజు, హర్షవర్ధన్ ,అవినాష్, విద్యార్థులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే




**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో శనివారం జిల్లా కలెక్టర్ హనుమంత్ జండాగే వలిగొండ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ప్రతిరోజు వస్తున్న అవుట్ పేషెంట్ల వివరాలు,ల్యాబ్ లో నిర్వహిస్తున్న పరీక్షల వివరాలను పరిశీలించారు. వార్డులు తిరిగి పేషెంట్లతో ఏ సమస్యలపై ఆసుపత్రికి వచ్చింది అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలం కాబట్టి సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, అందుబాటులో అన్ని రకాల మందులను, రాపిడ్ కిట్స్ సిద్ధంగా ఉంచుకోవాలని వైద్యాధికారులకు సూచించారు.ఆరోగ్య కేంద్రంలో పారిశుద్యపనులు పక్కగానిర్వహించాలనిదోమల వ్యాప్తి నివారణకు అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు.ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్వర్ణలత,డాక్టర్ స్వామి,ఎంపీడీఓ జితేందర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# వరంగల్ జిల్లాలో అడిషనల్ డైరెక్టర్ పర్యటన

**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**
తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ అడిషనల్ డైరెక్టర్ (మలేరియా & ఫైలేరియా) డాక్టర్ అమర్ సింగ్ శనివారం వరంగల్ జిల్లాలోని ఎంజీఎం హాస్పిటల్, రాయపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి సిబ్బందికి తగు సూచనలు చేసినారు.ఉదయం ఎంజీఎం సూపరింటెండెంట్ ఛాంబర్ లో జరిగిన సమావేశంలో అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ అమర్ సింగ్ మాట్లాడుతూ సంబంధిత ఎంజీఎం హాస్పిటల్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది సమన్వయం చేసుకుంటూ జిల్లాలోని డెంగ్యూ వ్యాధి ద్వారా ఎలాంటి మరణాలు సంభవించకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎంజీఎంలోని డెంగ్యూ వ్యాధిగ్రస్తులకు అందిస్తున్న చికిత్సను వార్డులలో తిరిగి పర్యవేక్షించారు.ఎంజీఎం లోని బ్లడ్ బ్యాంకు లో రక్తనిధి నిలువలు మరియు ప్లేట్లెట్లను వ్యాధిగ్రస్తులకు సరిపోయే విధంగా అందించేందుకు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వరంగల్ జిల్లాలోని రాయపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సందర్శించి వారి పరిధిలో గల డెంగ్యూ కేసుల వివరాలను తెలుసుకొని వ్యాధిగ్రస్తుల గృహాలను సందర్శించి వైద్యపరమైన సూచనలు చేశారు. అదేవిధంగా జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో జూమ్ మీటింగ్ నిర్వహించి వరంగల్ జిల్లాలో డెంగ్యూ,మలేరియా వ్యాధి తీవ్రత గురించి తెలుసుకొని తగు సూచనలు చేశారు.ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో యాంటీ లార్వా, దోమల నివారణ పిచికారి మందులను అందుబాటులో ఉంచుకోవాలని





వైద్యాధికారులకు సూచించారు. అన్ని గ్రామాలలో డ్రై డే- ఫ్రైడే నిర్వహించాలని తెలిపారు.ఇంటింటి జ్వర సర్వే చేపట్టి జ్వరపీడుతులకు సత్వరం వైద్య సేవలు అందించాలని, వ్యాధి ప్రభావిత ప్రాంతాలలో మెడికల్ క్యాంపు లను నిర్వహించాలని అదేవిధంగా ప్రజలందరూ పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ కాలానుగుణ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.అదేవిధంగా వైద్య సిబ్బంది కూడా అప్రమత్తంగా ఉంటూ తమ విధులను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. క్షేత్రస్థాయి పర్యటన అనంతరం జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి ని కలిసి జిల్లాలోని సీజనల్ వ్యాధుల పట్ల నివేదిక అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కాజీపేట వెంకటరమణ,ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ మురళి, డిప్యూటీ డిఎం&హెచ్వో డాక్టర్ గోపాల్ రావు,జెడ్ఎమ్ఓ డాక్టర్ సునీల్, ఏడి నాగయ్య, పిఓ డాక్టర్ మోహన్ సింగ్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వనజ, సబ్ యూనిట్ ఆఫీసర్లు మాడిశెట్టి శ్రీనివాస్, అజయ్,విజయేంద్ర కుమార్, యాదయ్య, నందా, సూపర్వైజర్లు సదానందం, రవీందర్, హెల్త్ అసిస్టెంట్లు కుమారస్వామి, చక్రపాణి, శ్యాంసుందర్, మత్యాస్ తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటర్ల జాబితాలో చోటు కల్పించాలి

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్,రాష్ట్ర ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటరు జాబితాలో చోటు కల్పిస్తూ పకడ్బందీగా ఓటరు జాబితా రూపొందించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి హైదరాబాద్ సీఈఓ కార్యాలయం నుంచి అదనపు సీఈఓ లోకేష్ కుమార్ తో కలిసి ఓటరు జాబితా సవరణ- 2025 పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ తో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, జనవరి 1, 2025 ప్రామాణికంగా ఓటర్ జాబితా సవరణ -2025 కట్టుదిట్టంగా నిర్వహించాలని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటరు జాబితాలో చోటు కల్పించేలా కార్యాచరణ అమలు చేయాలని తెలిపారు. జిల్లాలో ఓటరు జాబితా నమోదు ప్రక్రియపై అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఆగస్టు 20 నుంచి అక్టోబర్ 28 వరకు ప్రీ రివిజన్ నిర్వహించి అక్టోబర్ 29న ముసాయదా ఒటరు జాబితా విడుదల చేయాలని, నవంబర్ 28, 2024 వరకు సదరు జాబితా పై ప్రజల నుంచి అభ్యంతరాలను స్వీకరించాలని, రెండు శనివారాలు, ఆదివారాలు ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలని, డిసెంబర్ 24, 2024 లోగా అభ్యంతరాలను, ఓటర్ క్లెయిమ్స్ ను పూర్తి స్థాయిలో పరిష్కరించి, జనవరి 6, 2025 న తుది ఓటరు జాబితా రూపోందించాలని తెలిపారు. ఆగస్టు 20 నుంచి అక్టోబర్ 18, 2024 వరకు బూత్ స్థాయి అధికారులు పోలింగ్ కేంద్రాల వారిగా ఇంటింటికి తిరుగుతూ, ఓటరు ధృవీకరణ చేపట్టాలని, ఓటరు జాబితాలో అవసరమైన చోట పాత ఫోటోలను తొలగించి ఓటర్ల నూతన ఫోటోలు అప్లోడ్ చేయాలని, జనవరి 1, 2025 నాటికి 18 సంవత్సరాలు నిండే ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు చేయాలని అన్నారు. అక్టోబర్ 19 నుంచి అక్టోబర్ 28 వరకు జనవరి 1, 2025 ప్రామాణికంగా 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పిస్తూ ముసాయిదా జాబితాని రూపొందించాలని అన్నారు. ఓటర్ల జాబితాలో ఉన్న లాజికల్ పొరపాట్లు, డెమో గ్రాఫికల్ పొరపాట్లను పూర్తి స్థాయిలో సవరించాలని అధికారులను ఆదేశించారు. మరణించిన ఓటర్ల వివరాలను, శాశ్వతంగా వలస వెళ్లిన ఓటర్ల వివరాలను ఓటర్ జాబితా నుంచి ఫారం 7 ద్వారా తొలగించాలని అన్నారు. 1500 మంది ఓటర్లకు మించి ఉన్న పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ చేయాలని, అవసరమైన చోట నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించాలని అన్నారు. ఓటర్ జాబితాలో ఉన్న మల్టీ ఎంట్రీలను తొలగించాలని, అదేవిధంగా ఓటర్ కార్డు పై ఉన్న పొరపాట్లు పరిష్కరించాలని కలెక్టర్ లకు సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న 79 వేల 822 ఫారం 8 దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సీఈఓ ఆదేశించారు. ఓటరు నమోదుకు సంబంధించి ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం వారిగా ప్రత్యేక కార్యక్రమాలు రూపొందించి అమలు చేయాలని సూచించారు. ఓటరు నమోదు కార్యక్రమానికి సంబంధించి జిల్లాలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, షెడ్యూల్ ప్రకారం కార్యాచరణ చేసి, ఓటరు జాబితా సవరణ పూర్తి చేస్తామన్నారు. ప్రణాళికాబద్ధంగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటుహక్కు పొందేలా చర్యలు చేపడతామన్నారు. అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఖాళీగా ఉన్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్/వైరా ఆర్వో, నేలకొండపల్లి తహసీల్దార్/ఇఆర్వో ఖాళీల విషయమై సిఇఓ కు ప్రత్యామ్నాయ ఏర్పాట్లకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. మండలాల వారిగా దరఖాస్తులను సోమవారం సాయంత్రం లోగా ఆన్లైన్ లో బిఎల్ఓ క్షేత్ర పరిశీలనకు పుష్ చేయాలన్నారు. రోజువారి దరఖాస్తుల పరిష్కార ప్రగతిని సమర్పించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ ఎన్నికల విభాగ డిటి అన్సారీ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దివిస్ పరిశ్రమకాలుష్యం వల్లనష్టపోయినరైతాంగాన్ని ఆదుకోవాలి



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**

దివిస్ పరిశ్రమ కాలుష్యం వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలి,అని యాదాద్రి భువనగిరి సిపిఎం జిల్లా కార్యదర్శి జహంగీర్ అన్నారు.దివిస్ పరిశ్రమ నుండి వెలువడే రసాయనాల వల్ల భూగర్భ కాలుష్యం ఏర్పడి ఆరెగూడెం గ్రామంలో ప్రజలు అనారోగ్యానికి గురవుతా ఉన్నారని,వేసిన పంటలు తీవ్రంగా నష్టపోతున్నారని,బర్రెలు మూగ జీవాలు మృత్యువాత పడుతున్నాయని సిపిఎం బృందం పరిశీలనలో తేలిందని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండిజహంగీర్అన్నారుదివిస్ పరిశ్రమ వల్ల నష్టపోతున్న రైతాంగం సమస్యలు తెలుసుకొని మాట్లాడుతూ దివిస్ చుట్టుపక్కల గ్రామాలలో 200 నుండి 300 ఫీట్ల లోతుల్లోరసాయనలతో పూర్తిగ భూగర్భ జలాలు కాలుష్యంగా మారి బోరు నుంచి వచ్చే నీళ్లు వ్యవసాయానికి, గేదెలు త్రాగకుండాదుర్గంధమైన వాసనతో నిరుపయోగంగా మారాయని అన్నారు వ్యవసాయం,గేదెలు పై ఆధారపడిన రైతాంగం తీవ్రంగా నష్టపోతా ఉన్నారని అన్నారు ప్రజలకు అనారోగ్య సమస్యలు,గేదెలకు చర్మ వ్యాధులతో మృత్యువాత పడుతఉన్నాయి అన్నారు.పరిశ్రమల కాలుష్యం వల్ల భవిష్యత్తులో నోమ్యాన్ జోన్ గా ప్రకటించే అవకాశం ఉందని అన్నారు కాలుష్యం వల్ల రైతాంగం తీవ్ర ఇబ్బందులకు గురవుతా ఉంటే పిసిబి అధికారులు కంపెనీ యాజమాన్యం ముడుపులో మత్తులో ఉన్నారని అన్నారు. ప్రజల మద్దతు ఎన్నికైన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కంపెనీల కాలుష్యం పట్లస్పందించకపోవడం కారణం ఏంటని అన్నారు.కంపెనీల కాలుష్యం పట్ల ప్రభుత్వ యంత్రాంగం స్పందించకపోతే సిపిఎం ఆధ్వర్యంలో ప్రజాదర్బార్ నిర్వహిస్తామని అన్నారు దివిస్ పరిశ్రమ కాలుష్యంపై రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత స్థాయి కమిటీతో విచారణ జరపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈనెల 21వ తేదీన నష్టపోయిన రైతులతో కలెక్టర్ ని కలుస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూరుగుకృష్ణారెడ్డి,సిపిఎం మండల కార్యదర్శి గంగదేవి సైదులు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేశం,సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు చిరిక సంజీవరెడ్డి,డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె మధుకృష్ణ, నాయకులు బోయ యాదయ్య రైతులు అనంతుల రాములు, గుండెబోయిన బాలకృష్ణ,సబిత, శ్రీరాముల బక్కయ్య తదితరులు పాల్గొన్నారు.


## ఖమ్మం కోర్టును సందర్శించిన హైకోర్టు న్యాయమూర్తి




**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో**

ఖమ్మం పట్టణంలో శనివారం ప్రైవేటు కార్యక్రమానికి వచ్చిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె. శరత్,బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నేరెళ్ళ శ్రీనివాసరావు ఆహ్వానం మేరకు ఖమ్మం బార్ అసోసియేషన్ కు వచ్చి, న్యాయవాదులను ఉద్దేశించి మాట్లాడారు. న్యాయవాదులు నిత్యం విద్యార్థులుగా నేర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు వెంపటి అపర్ణ,ఎం. కల్పనా,కాసరగడ్డ దీప,బిక్కం రజని,ఏపూరి బిందు ప్రియా,రాళ్ళబండి శాంతిలత,వినుకొండ మాధవి న్యాయమూర్తులతో పాటు కార్యదర్శి చింతనిప్పు వెంకట్, కార్యవర్గంతో పాటు సీనియర్,జూనియర్,మహిళా న్యాయవాదులు పాల్గోన్నారు.

## కెటిఆర్ ను కలిసిన తూర్పు మాజీ ఎమ్మెల్యేవరంగల్ మున్సిపల్ డిప్యూటీ మేయర్ రిజ్వానా శమీమ్ మసూద్



**వరంగల్ బ్యూరో/ తరంగాలు:** హైదరాబాద్ తెలంగాణ భవన్ లో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ నిర్వహించిన గ్రేటర్ వరంగల్ బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్ల సమీక్షా సమావేశంలో తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్, మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్,డిప్యూటీ మేయర్ రిజ్వానా శమిమ్ మాసూద్, కార్పొరేటర్లు దిడ్డి కుమారస్వామి, సిద్ధం రాజు, టి. రమేష్ బాబు ఈ సమీక్ష సమావేశం లో పాల్గొన్నారు.

## వరంగల్ లో జ్యువలరీ మాల్ ప్రారంభించిన జోస్ అలుక్కాస్

**-నగరంలో కీర్తి సురేష్ సందడి**

**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

వరంగల్ ఆభరణాల రీటైల్ రంగంలో అగ్ర గామిసంస్థ అయిన జోస్ అలుక్కాస్ వరంగల్ లో సరికొత్త షోరూం ప్రారంభించింది. ఈ షోరూమ్ ను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రారంభించారు. మేయర్ గుండు సుధారాణి ముఖ్య అతిథిగా,సినీ నటి కీర్తి సురేష్ ప్రత్యేక అతిథిగా హాజరై సందడి చేశారు. ఈ సందర్భంగా కీర్తి సురేష్ మాట్లాడుతూ తాను వరంగల్ నగరానికి రావడం సంతోషంగా ఉందన్నారు. జోస్ ఆలుక్కాస్ జ్యువలరీ మాల్ లో కొత్త వెరైటీ డిజైన్ లతో తయారు చేసిన జ్యువలరీలు అందుబాటులో ఉన్నాయన్నారు.హనుమకొండ నక్కలగుట్ట లోని ఈ షో రూమ్ లో జోస్ అలుక్కాస్ మేనేజింగ్ డైరెక్టర్లు వర్గీస్ అలుక్కాస్,జాన్ అలుక్కా ఈ వేడుక లో పాల్గొన్నారు. ఆగష్టు 17 నుంచి 21 వరకూ రూ.60,000 విలువైన బంగారు,వజ్రాభరణాలు






కొనుగోలు చేసిన కస్టమర్ లు ప్రోత్సాహకంగా ఒక బంగారు నాణేన్ని ఉచితంగా అందుకుంటారు అదనంగా వజ్రాల మీద 20% తగ్గింపును, ప్లాటినమ్ ఆభరణాల మీద 7% తగ్గింపును కస్టమర్లు పొందవచ్చు. జోస్ అల్కాస్ లో చేసే ప్రతి కొనుకోలుతో ఒక బహుమతి కూడా లభిస్తుంది. అలాగే వివాహ ఆభరణాల కొనుగోళ్ళపై ప్రత్యేక తగ్గింపులు లభిస్తాయి. ఛైర్మన్ జోస్ అలుక్కా మాట్లాడుతూ...తెలంగాణలో మరోసారి కొత్త అభరణాల పోరూమ్ ను ప్రారంభిస్తున్నందుకు మాకు ఎంతో ఉత్సాహంగా ఉంది. ఈ వరంగల్ షోరూమ్ విస్తృతమైన, ఆకర్షణీయమైన కలెక్షన్లతో నిండి ఉంది అని చెప్పారు. కస్టమర్లను తమ పాత బంగారాన్ని హాల్మార్క్ కలిగి కొత్త బంగారు ఆభరణాలతో ఎక్స్ఛేంజ్ చేసుకుని వాటితోపాటు లభించే లాభాలను పొందల్సిందిగా ఆహ్వానిస్తున్నారు.ఈ షో రూమ్ లో బంగారం, వజ్రాలు, వెండి, ప్లాటినమ్ కలెక్షన్ ల ఎక్కువ డిజైన్లు లభ్యమవుతాయి. జోస్ ఆలుక్కాస్ తమ 60 వ వార్షికోత్సవ సంతోష వేడుకల్లో భాగంగా 6 ఎంజి ఆస్టర్ కార్లు గృహోపకరణాలు, బంగారు నాణేలతో సహా రూ.6 కోట్ల విలువైన బహుమతులను ప్రకటించింది.

## మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా నిర్వహించే పరుగులో పాల్గొనండి

**-వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

వరంగల్ కమిషనరేట్ పోలీసుల అధ్వర్యంలో మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న 4కె పరుగులో యువత,విద్యార్థులు ఉత్సహంగా పాల్గోనాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పిలుపునిచ్చారు.ఈ పరుగుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ ఓ ప్రకటన విడుదల చేస్తూ తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ తరువాత అతి పెద్ద నగరంపై వరంగల్ నగరంలో ప్రారిశ్రామిక అభివృద్ధితో పాటు, వివిధ వ్యాపార కేంద్రాల ఎర్పాటు, వీటితో పాటు అతి త్వరితకాలంలో వరంగల్ ట్రై సిటి ఎడ్యూకేషన్ హబ్గా మారడంతో ట్రై సిటి పరిధిలో పాఠశాలల చదువు మొదలుకొని వైద్య,ఇంజనీరింగ్ లాంటి ఉన్నత విద్య,ఉపాధి అవకాశాల కొసం యువత వారి సొంత ఊళ్లను వదిలి వరంగల్కు చేరుకుంటున్నారు.కాని చేరిన యువత,విద్యార్థులు




కొంత మంది వ్యక్తుల స్వార్థం కారణంగా యువత మత్తు పదార్థాలకు బానిసలు మారుతున్నారు.దీనితో మత్తు పదార్థాలను నిర్మూలించి మత్తు పదార్థాల రహిత వరంగల్ కమిషనరేట్గా గుర్తింపు తీసుకరావడంతో పాటు యువతను మత్తు పదార్థాలకు దూరం చేసి, వారిలో భవిష్యత్తు చిరుగించడం కొసం మత్తు పదార్థాలపై యువత, విద్యార్థులకు అవగాహన కల్పించడం కోసం వరంగల్ కమిషనరేట్ పోలీసుల అధ్వర్యంలో నేడు (18 వ తేది ఆదివారం రోజున) ఉదయం 7గంటలకు వరంగల్ పోలీస్ పరెడ్ గ్రౌండ్ నుండి 4కె పరుగును ప్రారంభించబడుతుందని,మత్తు పదార్థాలను సమూలంగా నాశనం చేసే లక్ష్యంగా చేసే ఈ పరుగులో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వివిధ కళాశాలు, పాఠాశాలు చెందిన విధ్యార్థులు, స్థానిక యువత ఈ 4కె పరుగులో ఉత్సహం పాల్గోని, యువతలో స్ఫూర్తి నింపాలని పోలీస్ కమిషనర్ యువతకు సూచించారు.ఈ పరుగులో మొద టగా వచ్చిన ముగ్గురుకి 5వేలు,మూడువేలు, రెండు వేలు చోప్పున నగదు పురస్కారాలు అందజేయడం జరుగుతుందని.ఈ పరుగులో జాతీయ స్థాయి క్రీడాకారులతో పాటు,తెలంగాణకు చెందిన ప్రముఖులు,కళాకారులు పాల్గోంటారని పోలీస్ కమిషనర్ తెలియజేసారు.

తరంగాలు Tharangalu Daily News Paper RNI. TELTEL / 2022 / 83463

# వైద్యురాలిపై అత్యాచార ఘటన హేయం

**-మడికొండ చౌరస్తాలో రాస్తారోకో నిరసన**
**-దేశ వ్యాప్తంగా ఉన్న వైద్యుల నిరసనలు,దీక్షలకు మద్దతు**
**-మాజీ చీఫ్ విప్,బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్**



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

వైద్యురాలిపై అత్యాచార ఘటన పై మడికొండ చౌరస్తాలో రాస్తారోకో నిరసన ఈ సందర్భంగా వినయ్భాస్కర్ మాట్లాడుతూ... పశ్చిమ బెంగాల్ రాజధాని కొలకత్తా లోని ఆర్ జీ కార్ వైద్య కళాశాల,ఆస్పత్రి జూనియర్ వైద్యురాలిపై హత్యాచార ఘటన బాధాకరం అన్నారు.సమాజంలో ప్రజల ప్రాణాలను కాపాడే గొప్ప వృత్తి... వైద్య వృత్తి వైద్యులను దేవుళ్ళుగా కొలిచే సంస్కృతి సమాజం మనది వైద్యులపై దాడులు సమాజానికి ప్రమాదకరం,హత్యాచార నిందితులను వెంటనే కఠినంగా శిక్షించాలన్నారు.దేశవ్యాప్తంగా ఆందోళన చేస్తున్న వైద్యులు,వైద్య సిబ్బంది కి మద్దతు తెలుపుతున్నాం,కొలకత్త డాక్టర్ కి జరిగిన ఘటన పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు. వైద్యులకు, వైద్య సిబ్బందికి రక్షణ కల్పించాలి వైద్యులపై దాడులు చేసే వారిని కఠినంగా శిక్షించే చట్టాలు తేవాలన్నారు. జూనియర్ వైద్యురాలి హత్యాచార నిందితులను వెంటనే శిక్షించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని బీఆర్ఎస్ పార్టీ తరఫున డిమాండ్ చేశారు. ప్రజల ప్రాణాలను కాపాడే వైద్యులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రాధికా రెడ్డి, బొంగు అశోక్ యాదవ్,చెన్నం మధు,సంకు నర్సింగ్,సోదా కిరణ్, రాజు నాయక్,మాజీ కార్పొరేటర్లు నార్లగిరి రమేష్,జోరిక రమేష్, నాయకులు పులి రజినీకాంత్, నరేడ్ల శ్రీధర్,రఘు,గబ్బెట శ్రీనివాస్, బుద్దె వెంకన్న,రమేష్, రామ్మూర్తి,గండు అశోక్ యాదవ్, విద్యార్థి నాయకులు వీరస్వామి, రాకేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ పండ్ చెక్కుల పంపిణీ

**-లబ్దిదారులకు అందజేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జినుకల రమేష్**



**తరంగాలు/నర్సింహుల పేట:**

నర్సింహులపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జీనుకల రమేష్ అధిర్వంలో డోర్నకల్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ ఆదేశానుసారం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జీనుకల రమేష్ బాధితులకు, ఆయా గ్రామాల గ్రామ పార్టీ అధ్యక్షులకు 28 చెక్కులను అందజేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మొత్తం తొమ్మిది లక్షల 58 వేల రూపాయలు నర్సింహులపేట మండలానికి వచ్చినట్లువారు వెల్లడించారు. పేదల పాలిట సీఎంఆర్ ఒక వరమని వారన్నారు. కార్యకర్తలు గ్రామాలలో ప్రజలకు నేరుగా ప్రతి అభివృద్ధి పథకాన్ని ప్రజాపాలన దృష్టిలోకి ఉంచుకొని ప్రజల వద్దకె అందజేయాలని వారున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రి లింగారెడ్డి, యూత్ అధ్యక్షులు చిర్ర సతీష్,కాస య్యకయ్య,బీసీ సెల్ అధ్యక్షులు గుండగాని వెంకన్న, చల్ల మధుకర్ రెడ్డి, ఐలయ్య , పొన్నం శ్రీకాంత్, తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తుకు మార్గ నిర్దేశకులు ఉపాధ్యాయులే

**-జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**






**తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి /**

విద్యార్థుల భవిష్యత్తుకు మార్గ నిర్దేశకులు ఉపాధ్యాయులేనని, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులలో చాలామంది మొదటి తరం విద్యార్థులు అని, వారి తల్లిదండ్రులకు కూడా వారి పిల్లల చదువు పట్ల ఆసక్తిని కలిగించవలసిన బాధ్యత ఉపాధ్యాయుల మీద ఉందని జిల్లా కలెక్టర్ శ్రీ జితేష్ వి పాటిల్ సూచించారు. కొత్తగూడెంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆనంద ఖని లో గల జిల్లా విద్య శిక్షణ కేంద్రంలో వర్క్ షీట్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ...జిల్లాలో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు పెంచడానికి వారికి ఇంటి పనిగా వర్క్ షీట్లు అందించే కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 48 ప్రాథమిక పాఠశాలలను ఎంపిక చేసి వారికి ముందుగా ప్రారంభ పరీక్ష నిర్వహించి ఫలితాలు సేకరించడం, ఈ 48 పాఠశాలలో 26 ఎన్నిక చేసిన పాఠశాలలలో వర్క్ షీట్ల కార్యక్రమాన్ని 20 రోజులపాటు అమలు చేసి తదుపరి ఒక తుది పరీక్ష నిర్వహించి ఫలితాలను బేరీజు వేసుకున్న తర్వాత సానుకూల ఫలితాలు వస్తే ఈ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా అమలు చేయడానికి సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రారంభ స్థాయిలో 20 రోజులకు సరిపడా రెండు నుండి 5వ తరగతి విద్యార్థులకు తెలుగు గణితము మరియు ఆంగ్లము భాషలకు సంబంధించిన వర్క్ షీట్లను తయారు చేయించి వాటిని విద్యార్థులకు అందిస్తున్నామని తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ ఎం వెంకటేశ్వర చారి మాట్లాడుతూ పిల్లలకు ఈ వర్క్ షీట్లను ఇంటి పనిగా ఇవ్వటం వల్ల ఉపాధ్యాయులపై ఎటువంటి భారం పడదని అంతేగాక ఆకర్షణీయంగా ఉన్న ఈ వర్క్ షీట్లను విద్యార్థిని విద్యార్థులు చాలా ఉత్సాహంతో ఇంటి వద్ద పూర్తి చేస్తారని దీనికోసం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తప్పనిసరిగా కృషి చేయాలని సూచించారు. అనంతరం జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ నాగరాజు శేఖర్ ఈ వర్క్ షీట్లను ఉపయోగించే విధానంపై ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వర్క్ షీట్ల తయారీలో పాల్గొన్న జిల్లా రిసోర్స్ పర్సన్ల బృందాన్ని గౌరవ జిల్లా కలెక్టర్ గారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్నిక చేసిన 48 ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పోడు భూముల రక్షణకు కృషి చేయాలి

**-పోడు రైతుల ప్రయోజనాలు దెబ్బతినకుండా,వారి ఉపాధికి భంగం కలగకుండా అటవీశాఖ మార్గదర్శకాలను అనుసరించాలి...**
**-రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ...**





**తరంగాలు /వరంగల్ జిల్లా బ్యూరో:**

పోడు రైతుల ప్రయోజనాలు దెబ్బతినకుండా, వారి ఉపాధికి భంగం కలగకుండా అటవీశాఖ మార్గదర్శకాలను అనుసరిస్తూ పోడు భూముల రక్షణకు కృషి చేయాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయశాఖ మంత్రి కోండా సురేఖ తెలిపారు. శనివారం రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయశాఖ మంత్రి కోండా సురేఖ హైదరాబాదులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్కతో కలిసి పోడు భూముల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.జిల్లా కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, డి ఎఫ్ ఓ అనుజ్ అగర్వాల్ లతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.రాష్ట్రంలో అటవీ భూముల విస్తీర్ణం, ఆర్.ఓ.ఎఫ్.ఆర్ చట్టం, జారీ చేసిన పోడు భూముల పట్టాలు, పెండింగ్లో ఉన్న దరఖాస్తులు మొదలగు వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఉన్నత అధికారులు వివరించారు. ఆర్ఓఎఫ్ఆర్ చట్టం ప్రకారం 13 డిసెంబర్ 2005 నాటికి సాగు చేస్తున్న గిరిజనులు, లేదా 13 డిసెంబర్ 2005 నాటికి మూడు తరాలపాటు సాగు చేసిన గిరిజనేతరులకు పోడు భూముల పట్టా పంపిణీకి అర్హులని అధికారులు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 2,30,735 మంది అర్హులను గుర్తించి వారికి 6,69,676 ఎకరాల అటవీ భూమి పట్టాలు పంపిణీ చేశామని తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయశాఖ మంత్రి కోండా సురేఖ మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటివరకు ఆమోదించిన ఆర్ఓఎఫ్ఆర్ దరఖాస్తులు పట్టాలు లబ్ధిదారునికి చేరిన వివరాల అందించాలని అధికారులకు సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు పంపిణీ చేసిన పోడు పట్టాల వివరాలు, పెండింగ్ ఉన్న దరఖాస్తులు, ప్రస్తుతం క్షేత్ర స్థాయిలో సాగు జరుగుతున్న అటవీ భూముల వివరాలతో కూడిన నివేదిక అటవీశాఖ, గిరిజన శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు సంయుక్తంగా రూపొందించి సమర్పించాలని మంత్రి ఆదేశించారు.పోడు భూముల పట్టా కోసం పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, అర్హత ఉంటే వారికి పట్టా పంపిణీకి చర్యలు తీసుకోవాలని, సదరు దరఖాస్తును తిరస్కరించే పక్షంలో దానికి గల కారణాలను స్పష్టంగా తెలియజేస్తూ నివేదిక అందించాలని అన్నారు. ఆర్ఓఎఫ్ఆర్ చట్టం ప్రకారం గతం నుంచి సాగు చేసుకుంటున్నా అటవీ భూములకు మాత్రమే పట్టాలు అందించాలని, కొత్తగా రాష్ట్రంలో ఇంచ్ అటవీ భూమి కూడా సాగు చేయడానికి వీలు లేదని, అటవీ భూముల సంరక్షణకు అటవీశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, ఎక్కడా నూతన ఆక్రమణలు జరగడానికి వీలులేదని మంత్రి స్పష్టం చేశారు. ఆర్ఓఎఫ్ఆర్ చట్టం పై ప్రజలకు సంపూర్ణ అవగాహన కల్పించాలని, తెలంగాణ రాష్ట్ర గిరిజనులకు, ఆదివాసీలకు మాత్రమే పట్టాలు మంజూరు చేయాలని, వలస వచ్చి నూతనంగా అటవీ ప్రాంతంలో చెట్లు నరకాలనీ చూస్తే కఠినంగా వ్యవహరించాలని మంత్రి పేర్కొన్నారు.

**-రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణాభివృద్ధి, శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ....**

గిరిజనులకు అటవీశాఖ వ్యతిరేకం అనే భావన తొలగించే విధంగా పని చేయాలని అన్నారు. కొత్తగా అడవుల నరికివేత జరగకుండా అటవీ శాఖ అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, అటవీ భూములు చెట్ల నరికివేత వల్ల కలిగే నష్టాలను విస్తృతంగా ప్రచారం చేయాలని మంత్రి తెలిపారు. అటవీ భూముల్లో స్మగ్లింగ్ జరగకుండా పక్కా నిఘా ఏర్పాటు కావాలని మంత్రి సీతక్క ఆదేశించారు. పెండింగ్ పోడు భూముల పట్టా దరఖాస్తులను మరోసారి పరిశీలించాలని సూచించారు. ఆర్ఓఎఫ్ఆర్ చట్ట ప్రకారం అర్హులందరికీ పట్టాలు అందజేయాలని తెలిపారు. అటవీ భూముల అనుమతుల కారణంగా గిరిజన, ఆదివాసీ ప్రాంతాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, రోడ్డు సౌకర్యం, త్రాగు నీరు, ఆసుపత్రి వంటి మౌలిక వసతుల కల్పన పనులకు అటవీ అనుమతులు త్వరగా వచ్చేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధతో చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. పట్టాలు మంజూరు చేసిన పోడు భూములలో రైతులు పామ్ ఆయిల్, జీడి మామిడి తోటలు మొదలగు లాభదాయక పంటలు సాగు చేసేలా రైతులకు అవసరమైన సహకారాలు, సూచనలు అందించాలని మంత్రి తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో హైదరాబాద్ నుండి అటవీ శాఖ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీమ్, ట్రైబల్ వెల్ఫేర్ సెక్రటరీ ఎ. శరత్, పిసిసిఎఫ్ ఆర్ఎం డోబ్రియాల్, పిసిసిఎఫ్(వైల్డ్ లైఫ్) ఏలుసింగ్, సిసిఎఫ్ ప్రియాంక వర్గీస్, వరంగల్ నుండి ఆర్డీఓ కృష్ణవేణి, డిటీడీఓ సౌజన్య అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సైని కలిసిన మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు



**తరంగాలు /నర్సింహులపేట:**

నర్సింహులపేట నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన సురేష్ ను బిఆర్ఎస్ పార్టీ మండల ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు గూగులోత్ రవి నాయక్ ఆధ్వర్యంలో కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. సన్మానించిన వారిలో పిఎసిఎస్ డైరెక్టర్ బాలు నాయక్, కాలు నాయక్,తదితరులు ఉన్నారు.

## అన్ని దానాల కన్నా అన్న దానం మిన్న

**తరంగాలు /ప్రతినిది జఫర్గడ్:**


సమాజంలో అన్ని దానాల కన్న అన్నదానం మిన్న అని గ్రామీణ ప్రాంతాల రూరల్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బెల్దే సతీష్ పేర్కొన్నారు.శనివారం మండల కేంద్రమైన జఫర్గడ్ లో వేల్పుగొండ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకుని వచ్చిన భక్తుల సౌకర్యార్థం మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదానం వంటి పవిత్రమైన కార్యక్రమం మరొకటి లేదని అన్నారు .ఈ కార్యక్రమంలో వైశ్య సంఘం నాయకులు పాలకుర్తి రాజయ్య, బోనగిరి శ్రవణ్



కుమార్, గందె సీతారాములు, అంచరి యుగేందర్, నాగరాజు హరి శంకర్, సోమేశ్వర్ రేవూరి శ్రీనివాస్,పూర్ణచందర్ శ్రీరాములు,కమల,అంబిక, శ్రావ్య, ధనలక్ష్మి,వాసవి, తదితరులు పాల్గొన్నారు.

# పోడు భూముల్లో వ్యవసాయ సాగు చేసుకుంటున్న అర్హులైన గిరిజనులకు త్వరలో హక్కులు



### -రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** పోడు భూములలో వ్యవసాయ సాగు చేసుకుంటున్న అర్హులైన గిరిజనులకు హక్కులు కల్పించేందుకు విధి విధానాలు రూపకల్పన చేయడం జరుగుతుందని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి, స్త్రీ-శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), అటవీశాఖ ముఖ్య కార్యదర్శి, ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, శాసనసభ్యులు, జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అటవీ మంత్రి మాట్లాడుతూ, పోడు భూముల సమస్య పరిష్కరించి అర్హులైన గిరిజనులకు హక్కులు కల్పించేందుకు విధి విధానాలు రూపకల్పన చేయాలని అన్నారు. పెండింగ్ దరఖాస్తులలో అర్హులైన వారిని గుర్తించాలని, భూముల విషయంలో ఏవైనా వివాదాలు ఉన్నట్లయితే క్షేత్రస్థాయిలో వాటిని పరిశీలించాలని అన్నారు. ఖమ్మం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పోడు భూముల సమస్య శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. పోడు భూముల పట్టా కొరకు గతంలో సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి అర్హులు ఉన్నట్లయితే క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారుల సమన్వయంతో సమగ్ర విచారణ జరిపి కమిటీల ద్వారా సమస్య పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అర్హులైన గిరిజనులకు న్యాయం జరిగేలా అటవీ, గిరిజన సంక్షేమ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అటవీ శాఖ అనుమతులు రహదారుల నిర్మాణాలకు చర్యలు చేపట్టడంతో పాటు అడవుల రక్షణకు అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారిణి విజయలక్ష్మి, అటవీ అభివృద్ధి అధికారిణి మంజుల, కలెక్టరేట్ సూపరింటెండెంట్ కె. శ్రీనివాసరావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు దోచిపెట్టిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న

**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**

బహునులు ఏకమై పోరాడితే రాజ్యాధికారంసాధించవచ్చునని నిరూపించిన వీరుడు ధీరుడుమహానుభావుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్. ఆధిపత్య కులాల పాలకులు బహుజనులను అణగదొక్కుతున్న 17వ శతాబ్దంలోనే స్వీయ సైన్యం తో దాడి చేసి దక్కన్ లో తొలి బహుజన రాజ్య స్థాపన చేసిన గొప్ప వ్యక్తి మహానుభావుడు వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సర్దార్ సర్వాయి పాపన్న జనగామ జిల్లా రఘునాథపల్లి మండలంలోని ఖిలా షాపూర్ (1950 -1709) లో మారగోని ధర్మన్న సర్వమ్మలకు జన్మించాడు. తండ్రి చిన్నతనంలోనే చనిపోతే అన్ని తానే పెంచినది తల్లి సర్వమ్మ. పాపన్న గౌడ్ కులస్తుల ఆరాధ్య దైవం ఎల్లమ్మ పరమ భక్తుడు. తల్లి కోరిక మేరకు గౌడ వృత్తిని స్వీకరించాడు. పూజలు చేసే సంప్రదాయం యుక్త వయసు వచ్చేనాటికి క్రమ క్రమంగావ్యతిరేకించాడు. బానిసత్వం నుండి ప్రజల కు విముక్తి కల్పించాలని కులవృత్తి చేయనని తల్లి దగ్గర ప్రతిజ్ఞ చేశాడు. పాపన్న ఎక్కువగా ఇతర బహుజన కులాల వారితో కలిసి తిరిగేవాడు వీరిలో చాకలి సర్వన్న, మంగలి మాసన్న, కుమ్మరి గోవిందు, జక్కుల పెరుమాళ్ళు, దుదేకుల పీ,కోత్వాల్, మీరు సాహెబ్ ముఖ్యులు. పాపన్నకు ఎలాంటి వారసత్వ నాయకత్వం కానీ ధనము కానీ లేవు. గిరిజనులను చేరదీసి వారికి యుద్ద



విద్యలనునేర్పాడు. పాపన్న ముందుగా తన చుట్టుపక్కల ఉన్న ఒక్కొక్క ప్రాంతాన్ని ఆక్రమించి విజయ దుర్గాలు కోటాలను నిర్మించాడు. 1678 నాటికి తాడికొండ వేములకొండలను తన ఆధీనంలోకి తెచ్చుకున్నాడు. చివరకు గోల్కొండ కోటను స్వాధీన పరుచుకుని ఏడు నెలల పాటు అధికారం రాజ్యాన్ని పాలించాడు అయితే మొగలు సేనలు వచ్చి అతనిని అతి కష్టం మీద పెట్టుకొనే క్రమంలో వారికి దొరకకుండా అతని దగ్గర ఉన్న ఖడ్గంతో అతని తలను నరుక్కున్నాడు మొగులు సైన్యానికి దొరకకుండా వారి చేతిలో చావకుండా వీర మరణం పొందిన మహానుభావుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్. పాపన్న ఒక సాధారణ గౌడ కుటుంబం నుండి వచ్చిన వాడు కనుక అతనికి ప్రజలు కష్ట నష్టాలు అన్ని తెలుసు అందుకే పాపన్న రాజ్యంలో పన్నులు లేవు ఖజానా కొరకు జమీందారు సుకేదారులపై తన గెరిల్లా సైన్యంతో దాడి చేయించేవాడు వారి వద్ద నుంచి దోచుకున్న సొమ్మును ప్రజలకు పంచిపెట్టేవాడు. వారి భూములను కూడా ప్రజలకు పంచాడు పాపన్న అనేక ప్రజామోద యోగ్యమైన పనులను చేశాడు. అతని రాజ్యంలో సామాజిక న్యాయము పాటించేవాడు. తాటికొండలో చెక్ డ్యామ్ ను నిర్మించాడు. అతను ఎల్లమ్మకు భక్తులు కావున హుజురాబాద్ లో ఎల్లమ్మ గుడి కట్టించాడు. అది రూపం మారిన నేటికి అలాగే ఉంది. పిచ్చిక కుంట్ల వారు దాసరి కాండ్ర వారు వీర ముష్టి వారు పాపన్న చరిత్రను వీరగాథలుగా ఊరురా తిరిగి చెప్పేవారు. అలా జానపద కళారూపాల ద్వారానే పాపన్న చరిత్రను సంబంధించి ప్రాథమిక ఆధారాలు లభించాయి. అయితే ఆంగ్లేయ కవి జి.యే. బోయాల్ ఇండియన్ ఏంటిటిక్వేరి పత్రికలో 1874లోరాశాడు. పాపన్నవీరత్వానికి గుర్తుగాలండన్, మ్యూజియంలో విగ్రహాన్నిపొందపరిచారు. కేంబ్రిడ్జి యూనివర్సిటీ ప్రెస్ బుక్ లో పాపన్న గురించి రాశారు. జనగామ జిల్లా ఖిల్లాషాపూర్ లో 17వ శతాబ్దంలో పాపన్న నిర్మించిన చారిత్రక కోట ఇప్పటికీ నిలిచి ఉంది దాని పరిరక్షించడానికి తెలంగాణ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. దంతూరి సత్తయ్య గౌడ్ ఎం ఏ. ఎల్ ఎల్ బి. అడ్వకేట్ వలిగొండ.

# మహిళా డాక్టర్ ను హత్య చేసిన నిందితులను వెంటనే శిక్షించాలి

**తరంగాలు /హైదరాబాద్ సిటీ /**

పశ్చిమ బెంగాల్లో వెంటనే రాష్ట్రపతి పాలన పెట్టాలి. ఈ దేశ ప్రధాని మహిళా డాక్టర్ హత్యపై స్పందించి నిందితులకు ఉరిశిక్ష పడే విధంగా ఆదేశాలు జారీ చేయాలి. ఒక మహిళా ముఖ్యమంత్రి ఉన్న రాష్ట్రంలో ఒక మహిళా డాక్టర్ పై అత్యాచారం చేసి , హత్య చేసిన ఇంతవరకు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం చాలా దురదృష్టకరం, అదే రాష్ట్రంలో 12 మంది మహిళ ఎంపీలు ఉండి కూడా ఎలాంటి చర్యలు చేపట్టాపోటం సిగ్గుచేటు అని ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాతా మధు పేర్కొన్నారు. బిఆర్ఎస్ ఎమ్మెల్సీ అధ్యక్షుడు తాతా మధుసూధన్. హైదరాబాద్ నిజాంపేట్ లో గల శ్రీ శ్రీ హోలిస్టిక్ హాస్పిటల్ వద్ద యాజమాన్యం ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో ఖమ్మం ఎమ్మెల్సీతాతా మధుసూధన్ పాల్గొని,




సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, హైదర్ నగర్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఇటీవల కోల్‌కత్తా లోని ఆర్ జి మెడికల్ కళాశాల, హాస్పిటల్ నందు మహిళా డాక్టర్‌పై దారుణంగా అత్యాచారం చేసి, హత్య చేసిన విషాద ఘటనపై నిరసన వ్యక్తం చేశారు. నిందుతులకు ఉరిశిక్ష పడేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోని ఈ లాంటి ఘటనలు మళ్ళీ జరగకుండా ఉండే విధంగా చట్టాలు చేయాలని, ఎమ్మెల్సీ తాతా మధుసూధన్, పేర్కొన్నారు. ఇతర నాయకులు పెద్దఎత్తున నినాదాలు చేశారు. నిందితులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, పౌరులందరికీ భద్రత కల్పించాలని కోరారు.

## ప్రభుత్వం ఇచ్చిన గ్యారంటీలను అమలు చేయాలని కోరుతూ చలో హైదరాబాదును జయప్రదంచేయండి.

### -పిఐ ఎంఎల్ మాస్ లైన్ పిలుపు

**పినపాక /తరంగాలు**

ప్రభుత్వం ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేయాలని కోరుతూ ఈనెల 22న హైదరాబాదులో జరిగే ప్రదర్శనను, ధర్నాను జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మణుగూరు డివిజన్ కార్యదర్శి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్. మధుసూదన్ రెడ్డి ప్రజలను కోరారు. శనివారం చలో హైదరాబాద్ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ అనేక హామీలను ఇచ్చిందని, ఆ హామీలతో పాటు 6 గ్యారంటీలను కూడా ఇచ్చిందన్నారు. ఇచ్చిన 6 గ్యారంటీలలో కొత్త రేషన్ కార్డులు, కొత్త పెన్షన్లు, వృద్ధుల, వికలాంగుల పెన్షన్ల పెంపు, మహాలక్ష్మి పథకంలో భాగంగా ప్రతి మహిళకు నెలకు 2500 రూపాయలు, వ్యవసాయ కార్మికులకు 12 వేల జీవనభృతి, పోడు భూములకు పట్టాలు, తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం తదితర హామీలను అమలు చేయవలసి ఉన్నప్పటికీ నేటికీ అమలు చేయలేదన్నారు. ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయాలని కోరుతూ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఈనెల 22 వ తారీఖున హైదరాబాదులో జరిగే ప్రదర్శనను, ధర్నాను జయప్రదం చేయాలని ప్రజలను కోరారు. ఇచ్చిన గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు బి. మల్సూరు, శెట్టిపల్లి. నాగేశ్వరరావు, తోలేం. లక్ష్మయ్య, బుచ్చి రాములు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

### -మహిళలపై దాడులను శిక్షించుటకు ప్రత్యేక చట్టాలు
### -ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం ప్రేమ్ కుమార్ డిమాండ్ చేశారు



**పినపాక /తరంగాలు**

కోల్ కత్తా లో వైద్యురాలపై జరిగిన హత్యను నిరసిస్తూ శనివారం నేతకాని హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు జనగం నరేష్ ఆదేశాల మేరకు ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా దుర్గం ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ ఇటీవల కోల్ కత్తా లో జరిగిన అత్యాచారం, హత్యను ఖండించారు, ఈ దుర్ఘటన యావత్ భారతావని నివ్వెరపోయేలా చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.

ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎన్ఎస్ఎఫ్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు జిమ్మిడి ప్రకాష్, జాడి నాగరాజు, కొండ గొర్ల కోటేష్, దుర్గం శరత్ బాబు, గోగు విశ్వనాథ, జాడి శ్రీనివాస్, దుర్గం సందీప్, జాడి రవి, గోగు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన పాపన్న గౌడ్ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించాలి

### -హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి
### -తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొనగాని యాదగిరి గౌడ్

**తరంగాలు ప్రతినిధి /వరంగల్ :**



తెలంగాణ బహుజన ఆత్మ గౌరవానికి, ధీరత్వానికి ప్రతీకగా నిలిచిన తొలి బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలను రాష్ట్రంలోని గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలిని తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొనగాని యాదగిరి గౌడ్ ఒక ప్రకటన లో పిలుపునిచ్చారు. ఆగష్టు 18 సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి రోజుని సెలువు దినంగా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని యాదగిరి గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వమే పాపన్న గౌడ్ జీవిత చరిత్రను పాఠ్య పుస్తకాలలో లిఖించాలని కోరారు. ఆగష్టు 18వ ఆదివారం రోజున రాష్ట్ర ప్రభుత్వం అధికారంగా నిర్వహించే సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374వ జయంతి వేడుకలకు అన్ని జిల్లాలలో గౌడ కులస్తులు, బహుజనులు, మేధావులు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నారగోని కుమారస్వామి గౌడ్, రాష్ట్ర కార్యదర్శి చింత రమేష్ గౌడ్, వరంగల్ జిల్లా అధ్యక్షులు మంద వెంకన్న గౌడ్ , హనుమకొండ జిల్లా అధ్యక్షులు నకరకంటి మోహన్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు దూలం రాజేందర్ గౌడ్, దూలం పరమేష్ గౌడ్, కోటగిరి శ్రీనివాస్ గౌడ్, తిరుపతి గౌడ్, బుర్ర శ్యామ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper

## నిందితుడికి శిక్ష పడినప్పుడే పోలీస్ శాఖపై
# "ప్రజలకు నమ్మకం కలుగుతుంది"

**-నూతన చట్టాలను అనుసరిస్తూ పెండింగ్ కేసులు త్వరగా పూర్తి చేయాలి**

**- ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీస్**



**తరంగాలు ప్రతినిధి / మహబూబాబాద్ :** నిందితుడికి శిక్ష పడినప్పుడే పోలీస్ శాఖ పై ప్రజలకు నమ్మకం కలుగుతుందని మహబూబాబాద్ ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీస్ అన్నారు. శనివారం మహబూబాబాద్ ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీస్ మహబూబాబాద్ జిల్లా పరిధిలోని సీఐలు, డిఎస్పీలతో మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రేవ్ కేసులు పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షాలో పెండింగ్ లో ఉన్న గ్రేవ్ కేసులు,మర్డర్, రేప్, పోస్కో కేసుల గురించి అధికారులతో చర్చించి తగు సూచనలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న కేసులు నూతన చట్టాలను అనుసరిస్తూ దర్యాప్తు పూర్తి చేయాలనీ అన్నారు. సైబర్ నేరాల పై గ్రామీణ ప్రాంతాలలో వారికి సైతం అవగాహనా కలిపించాలని అన్నారు. ఈ సమావేశంలో టౌన్ డిఎస్పీ తిరుపతి రావు,డి.సిఆర్.బి సీఐ సత్యనారాయణ, సీఐ లు పాల్గొన్నారు.

# ప్రజలు పోలీసులపై పెట్టుకున్న నమ్మకానికి తగ్గట్లుగా పనిచేయాలి

**-వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ**






**తరంగాలు ప్రతినిధి /వరంగల్ :** పోలీస్ ప్రతిష్టకు భంగం కలిగించే రీతిలో అధికారులు వ్యవహారిస్తే సహించేది లేదని,ప్రజలు పోలీసులపై పెట్టుకున్న నమ్మకానికి తగ్గట్లుగా పనిచేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ అధికారులను ఆదేశించారు. మామూనూర్ పోలీస్ డివిజనల్ కార్యాలయమును వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ తనిఖీ చేశారు. శనివారం మధ్యాహ్నం మామూనూర్ ఏసీపీ కార్యాలయమునకు చేరుకున్న పోలీస్ కమిషనర్ కు ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్, ఏసీపీ తిరుపతి మొక్కలను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ డివిజనల్ కార్యాలయమునకు సంబంధించిన రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీలించడంతో పాటు ఏసీపీ దర్యాప్తు అధికారిగా వున్న పెండింగ్ కేసుల వివరాలు, నేరస్తుల అరెస్ట్, కేసుల దర్యాప్తు స్థితి గతులపై పోలీస్ కమిషనర్ ఏసిపిని అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీల్లో భాగంగా డివిజినల్ పోలీస్ అధికారులతో కమిషనర్ ఏర్పాటు చేసిన సమావేశంలో అధికారుల పనీతీరుపై సమీక్షా జరిపారు. చివరగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ముఖ్యంగా డయల్ 100 నుండి వచ్చే ఫిర్యాదులపై స్టేషన్ అధికారులు తక్షణమే స్పందించి త్వరితగతిన బాధితులకు సహాయం అందించాలన్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఏసీపీ కార్యాలయం ఆవరణలో పోలీస్ కమిషనర్ మొక్కలను నాటారు. ఈ తనిఖీల్లో మామూనూర్, గీసుగొండ, ఏనుమాముల ఇన్స్ స్పెక్టర్లు రవికుమార్, బాబులాల్, రాఘవేందర్, పర్వతగిరి సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ రాజగోపాల్, సంగెం, పర్వతగిరి, ఐనవోలు ఎస్. ఐలు నరేష్, ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన

**-పి.ఏ.సి.ఎస్ ఛైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా**



**తరంగాలు ప్రతినిధి /వర్ధన్నపేట :** వర్ధన్నపేట మండలం కొత్తపల్లి గ్రామంలో బూర్గు మొగిలి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పి.ఏ.సి.ఎస్ ఛైర్మన్ రాజేష్ ఖన్నా వారి కుటుంబాన్ని పరామర్శించి, రూ. 4వేలు వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ కమ్మగోని సుధాకర్,గౌడ కుల పెద్దమనిషి తాల్లపెల్లి యాదగిరి, కృష్ణ చారి,రాజబాబు,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పగడ్బందీగా ఓటర్ జాబితా రూపొందించాలి... 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరిని "ఓటరు జాబితాలో నమోదు చేయాలి"







**-రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి..**
**-ఆగస్టు 20 నుంచి బి.ఎల్.ఓ ఇంటింటి సర్వే చేపట్టాలి**
**-అక్టోబర్ 29న ముసాయిదా ఓటర్ జాబితా విడుదల, నవంబర్ 28 వరకు అభ్యంతరాల స్వీకరణ**
**-ఓటరు నమోదు కార్యక్రమం పై రాజకీయ పార్టీలతో సమావేశం**
**-ఓటరు జాబితా సవరణ 2025 పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించిన రాష్ట్ర ముఖ్య ఎన్నికల అదికారి**

**తరంగాలు/వరంగల్ జిల్లా బ్యూరో :** 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటరు జాబితాలో నమోదు చేస్తూ పకడ్బందిగా జాబితా రుపొందించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. శనివారం రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి హైదరాబాద్ సీఈఓ కార్యాలయం నుంచి అదనపు సీఈఓ లోకేష్ కుమార్ తో కలిసి ఓటరు జాబితా సవరణ 2025 పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వరంగల్ జిల్లా కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, జిడబ్ల్యూ ఎంసీ కమీషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాఖేడే, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి లతో కలసి వరంగల్ నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, జనవరి 1, 2025 ప్రామాణికంగా ఓటర్ జాబితా సవరణ 2025 కట్టుదిట్టంగా నిర్వహించాలని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటరు జాబితాలో చోటు కల్పించేలా కార్యాచరణ అమలు చేయాలని తెలిపారు. జిల్లాలో ఓటరు జాబితా నమోదు ప్రక్రియ పై అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించాలని ఆయన అధికారులకు సూచించారు. ఆగస్టు 20 నుంచి అక్టోబర్ 28 వరకు ప్రీ రివిజన్ నిర్వహించి అక్టోబర్ 29న ముసాయదా ఓటరు జాబితా విడుదల చేయాలని, నవంబర్ 28, 2024 వరకు సదరు జాబితా పై ప్రజల నుంచి అభ్యంతరాలను స్వికరించాలని, రెండు శనివారాలు, ఆదివారాలు ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలని, డిసెంబర్ 24, 2024 లోగా అభ్యంతరాలను, ఓటర్ క్లెయిమ్స్ ను పూర్తి స్థాయిలో పరిష్కరించి, జనవరి 6, 2025 న తుది ఓటరు జాబితా రుపోందించాలని తెలిపారు. ఆగస్టు 20 నుంచి అక్టోబర్ 18, 2024 వరకు బూత్ స్థాయి అధికారులు పోలింగ్ కేంద్రాల వారిగా ఇంటింటికి తిరుగుతూ ఓటరు ధృవీకరణ చేపట్టాలని, ఓటరు జాబితాలో అవసరమైన చోట పాత ఫోటోలను తొలగించి ఓటర్ల నూతన ఫోటోలు అప్లోడ్ చేయాలని, జనవరి 1, 2025 నాటికి 18 సంవత్సరాలు నిండే ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు చేయాలని అన్నారు. అక్టోబర్ 19 నుంచి అక్టోబర్ 28 వరకు జనవరి ఒకటి 2025 ప్రామాణికంగా 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పిస్తూ ముసాయిదా జాబితాన్ని రూపొందించాలని అన్నారు. ఓటర్ల జాబితాలో ఉన్న లాజికల్ పొరపాట్లు, డెమో గ్రాఫికల్ పొరపాట్లను పూర్తి స్థాయిలో సవరించాలని అధికారులను ఆదేశించారు. మరణించిన ఓటర్ల వివరాలను, శాశ్వతంగా వలస వెళ్లిన ఓటర్ల వివరాలను ఓటర్ జాబితా నుంచి ఫారం 7 ద్వారా తొలగించాలని అన్నారు. 1500 మంది ఓటర్లకు మించి ఉన్న పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ చేయాలని , అవసరమైన చోట నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించాలని అన్నారు. ఓటర్ జాబితాలో ఉన్న మల్టీ ఎంట్రీలను తొలగించాలని, అదేవిధంగా ఓటర్ కార్డు పై ఉన్న పొరపాట్లు పరిష్కరించాలని కలెక్టర్ లకు సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న ఫారం 8 దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సీఈఓ ఆదేశించారు. ఓటరు నమోదుకు సంబంధించి ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం వారిగా ప్రత్యేక కార్యక్రమాలు రుపొందించి అమలు చేయాలని సూచించారు. ఓటరు నమోదు కార్యక్రమానికి సంబంధించి జిల్లాలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్సు లో రెవెన్యూ డివిజన్ అధికారి కృష్ణవేణి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల స్ఫూర్తితో హక్కులు సాధించుకుందాం..

**-కల్లుగీత కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి**



**తరంగాలు ప్రతినిధి/ జఫర్గఢ్ :** ఆగస్టు 2 నుండి 18 వరకు అమరుల యాదిలో గీతన్నల చైతన్య యాత్ర కార్యక్రమం మండల కేంద్రంలో గాంధీ సెంటర్లో కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షులు గడ్డం రాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు కుర్ర ఉప్పలయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య, హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్లుగీత కార్మికుల హక్కుల కొరకు పోరాడి అమరులైన సంఘం నాయకులను యాది చేసుకుంటూ , కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఆగస్టు 2 న బొలగాని పుల్లయ్య 36 వ వర్ధంతి నుండి 18న సర్దార్ సర్వాయి పాపన్న 374 వ జయంతి వరకు అమరుల యాదిలో గీతన్నల చైతన్య యాత్ర ప్రతి సంవత్సరం లాగానే అన్ని జిల్లాల్లో నిర్వహిస్తున్నాము. అన్నారు. హబ్రాజ్ మామ్లాలకు వ్యతిరేకంగా పోరాటం చేసి సొసైటీలు ఏర్పాటు చేసుకోవడం, నౌకర్ నామా లాంటి చట్టాలను రద్దు చేయించడం. ఎక్స్ గ్రేషియా, చెట్ల పెంపకానికి భూమి, పెన్షన్ తదితర హక్కులు సాధించిన చరిత్ర కల్లు గీత కార్మిక సంఘానిది. దానికి నాయకత్వం వహించిన బొమ్మగాని ధర్మబిక్షం, యస్ ఆర్ దాట్ల, తొట్ల మల్సూర్, బైరు మల్లయ్య, దేశిని చిన్న మల్లయ్య, వర్దెళ్ళి బుచ్చి రాములు, పెరుమాళ్ళ జగన్నాథం, బొలగాని పుల్లయ్య ఘనగాని గౌరయ్య దూడల నరసయ్య అంబటి సత్యనారాయణ లాంటి ఎందరో అమరవీరులు ఉన్నారు. వారిని స్మరించుకుంటూ నేటి తరానికి వారి త్యాగాలను తెలుపుతాం. మరియు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో గీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వానికి, ప్రజా ప్రతినిధులకు, సంబంధిత అధికారులకు ఈ సందర్భంగా విన్నవిస్తాం. డిమాండ్స్ చేస్తూ వృత్తిలో ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలి. సేఫ్టి మోకులు వృత్తి చేసేవారందరికి ఉచితంగా ఇవ్వాలి. ప్రమాదానికి గురై చనిపోయిన వారి కుటుంబాలకు, శాశ్వత వికలాంగులకు 10 లక్షలు, తాత్కాలిక వికలాంగులకు లక్ష చొప్పన ఎక్స్ గ్రేషియా నెల రోజుల లోపు ఇవ్వాలి. మెడికల్ బోర్డు విదానం తొలగించాలి. వృత్తిలో ఎక్కడ ప్రమాదం జరిగినా వర్తింప జేయాలి బెల్టు షాపులను పూర్తిగా నిషేదించాలి. కల్లులోని పోషకాలను, ఔషద గుణాలను ప్రభుత్వమే ప్రచారం చేసి మార్కెట్ సౌకర్యం కల్పించాలి. గీత కార్మికులకు ప్రస్తుతం ఇస్తున్న పెన్షన్ ఎలాంటి షరతులు లేకుండా 50 సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికునికి చేయూత పథకం ద్వారా 4వేలు ఇవ్వాలి. కల్లుగీత కార్మికులందరికి వృత్తికి ఉపయోగ పడే ద్విచక్ర వాహనాలు ఇవ్వాలి. రాష్ట్ర బడ్జెట్లో గీత కార్మికుల సంక్షేమానికి 5 వేల కోట్లు కేటాయించి టాడి కార్పోరేషన్ ని సమర్దవంతంగా నిర్వహించాలి. ప్రతి సొసైటికి చెట్ల పెంపకానికి 5 ఎకరాలు ప్రభుత్వ భూమి ఇవ్వాలని ఉన్న 560 జివో అమలు చేయాలి. లేదా కొనివ్వాలి. టిడిపి ప్రభుత్వం హయాంలో ఇచ్చిన 439 సొసైటీల భూములకు పెన్సింగ్ చేయించాలి. తాటి, ఈత, జీనుగు, ఖర్జూర తదితర కల్లునిచ్చే పొట్టి చెట్లు నాటాలి కల్లుగీత కార్పోరేషన్ నుండి వృత్తిలో చనిపోయిన వారి కుటుంబాలకు ఇస్తున్న తక్షణ సహాయం పెంచాలి. దహన సంస్కారాల కొరకు 50,000లు, గాయాలైన వారికి వైద్య ఖర్చుల కొరకు 25,000లు ఇవ్వాలి. నీరా,తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలు ప్రతి జిల్లా కేంద్రంలో నెలకొల్పాలి. గౌడ యువతీ యువకులకు ఉపాది కల్పించాలి. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కుర్ర ఉప్పలయ్య గారు. వారు మాట్లాడుతూ తాటి ఈత చెట్లు నరికిన వారిపై కఠిన చర్యలు తీసుకునే విదంగా కొత్త చట్టం తీసుకరావాలి వేతన గీత కార్మికులకు అసోషియేట్ మెంబర్షిప్ ఇవ్వాలి, కనీస వేతనాలు అమలు చేయాలి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింప చేయాలి. ప్రతి గ్రామంలో కమ్యూనిటీ భవనం నిర్మించి ఇవ్వాలి సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై నెలకొల్పాలి. కాగ్రేస్ ఎన్నికల ప్రణాళికలో ప్రకటించిన విదంగా జనగాం జిల్లాకు సర్వాయి పాపన్న పేరు పెట్టాలిని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి KGKS. జిల్లా కమిటీ సభ్యులు నాయిని యాదగిరి, మెరుగు నర్సింగం మండల నాయకులు , మూల యాకయ్య, వడ్లకొండ సుధాకర్, టిసిఎస్ అధ్యక్షులు మల్లం రాజమౌళి,తాళ్లపల్లి కొండల్ గౌడ్, మల్లం కొమురయ్య , మల్లం యాకయ్య చిర్ర చందర్ , వెల్ది ఉపేందర్ సాయికుమార్, బి సురేష్, గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL / 2022 / 83463

# 510 జీవో అందరికీ అమలు చేయాలి

**-ఎమ్మెల్సీ కోదండరాం ను కలిసిన జాతీయ ఆరోగ్య మిషన్ ఆరోగ్య మిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా**



**తరంగాలు ప్రతినిధి/ హైదరాబాద్ :** జాతీయ ఆరోగ్య మిషన్ లో 510 జీవో ను అందరికీ వర్తింప చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 4000 వేల మందికి గత బి.ఆర్.ఎస్. ప్రభుత్వం అన్యాయం చేసిందని వెంటనే 4000 మందికి న్యాయం చేసి 4000 మందికి 510 జీవో అమలుకు చర్యలు వెంటనే తీసుకోవాలని ఎమ్మెల్సీ కోదండరాం రెడ్డికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులందరికీ సుప్రీంకోర్టు గైడ్లెన్స్ ప్రకారం సమాన పనికి సమాన వేతనం వెంటనే ప్రకటించాలని , మహిళా ఉద్యోగులకు 180 రోజులతో వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని, ప్రతి నెల 1వ తేదీ జీతాలు ఇవ్వాలని , హెల్త్ కార్డ్స్ , హెల్త్ ఇన్సూరెన్స్ మరియు వారి కుటుంబ సభ్యులందరికీ వర్తించే విధంగా తీసుకురావాలి.క్యాడర్ ఫిక్సేషన్ చేయాలని, ఎన్ హెచ్ ఎం లో 65 సంవత్సరాలు నిండినవారికి రిటర్మెంట్ ప్రకటించి ఉద్యోగి ఒక నెల పెన్షన్ 25000 ఇచ్చేటట్టుగా ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ సారంగుల బాలసుబ్రమణ్యం, ఆయుష్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.శ్రీనివాస్, ఎన్ హెచ్ ఎం రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ సరికొండ సురేష్ గౌడ్ ,జనగాం జిల్లా ప్రధాన కార్యదర్శి గణేష్, జగిత్యాల జిల్లా ప్రెసిడెంట్ పద్మ, యువనేత మురళి మోహన్, వీ.లోకేష్ , బాల్ రెడ్డి మల్లేశం, ఎన్సిడి రమేష్, టి.బి ఎంప్లాయిస్ సరిత, శ్రీకాంత్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# స్పెషల్ డ్రైవ్ ను సద్వినియోగం చేసుకోవాలి

**-వర్ధన్నపేట యూత్ కాంగ్రెస్ నాయకులు కుల్ల యాకాంతం**



**తరంగాలు ప్రతినిధి :వర్ధన్నపేట :** అర్హత ఉన్న రుణమాఫీ కానీ రైతుల కోసం ప్రభుత్వం స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తుందని రుణమాఫీ కాని రైతులు ఈ స్పెషల్ డ్రైవ్ ను సద్వినియోగం చేసుకోవాలని వర్ధన్నపేట యూత్ కాంగ్రెస్ నాయకులు కుల్ల యాకాంతం రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ స్పెషల్ డ్రైవ్ ద్వారా అధికారులు ఇంటింటికి వెళ్లి ఫిర్యాదులు స్వీకరిస్తారని తెలిపారు.ఆధార్ కార్డులో తప్పులుంటే ఓటర్, రేషన్ కార్డ్ ,డ్రైవింగ్ లైసెన్స్ అధికారులకు చూపించాలని, రేషన్ కార్డు లేకపోతే సర్వే నిర్వహిస్తారని, ఆధార్, బ్యాంక్ ఖాతాలో తేడాలుంటే పోర్టర్ లో సరి చేస్తారని తెలిపారు. అసలు ,వడ్డీ లెక్కలు సరిలేకపోతే అధికారులు దిద్దుబాటు చర్యలు చేపడతారని రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని యూత్ కాంగ్రెస్ నాయకులు కుల్ల యాకాంతం తెలిపారు.

# రోహిత్ తో కలిసి జైస్వాల్ ఇన్నింగ్స్ ప్రారంభం

**-బంగ్లాతో తొలి టెస్టుకు టీమిండియా కీలక నిర్ణయం!!**



భారత్-బంగ్లాదేశ్ మధ్య తొలి టెస్టు మ్యాచ్ చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో సెప్టెంబర్ 19 నుంచి జరగనుంది. భారత జట్టు టర్నింగ్ పిచ్ని సిద్ధం చేయగలదు. ఇలాంటి పరిస్థితుల్లో బంగ్లాదేశ్ బ్యాట్స్మెన్లు టీమ్ ఇండియా స్పిన్నర్లతో పోటీ పడే అవకాశం ఉంది. భారత్ వర్సెస్ బంగ్లాదేశ్ జట్ల మధ్య స్పిన్ బౌలింగ్ అతిపెద్ద అంశం అవుతుంది. ఇది సిరీస్లో కీలకమార్పును స్పష్టం చేస్తుంది. చెన్నై వేదికగా జరగనున్న తొలి టెస్టు మ్యాచ్లో టీమిండియా ముగ్గురు స్పిన్నర్లతో బరిలోకి దిగనుంది. బంగ్లాదేశ్తో చెన్నైలో జరుగుతున్న తొలి టెస్టు మ్యాచ్లో కెప్టెన్ రోహిత్ శర్మతో కలిసి యశస్వి జైస్వాల్ ఇన్నింగ్స్ ప్రారంభించవచ్చు. కెప్టెన్ రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్ తమ తుపాన్ బ్యాటింగ్తో టీమిండియాకు దూకుడు ఆరంభాన్ని అందించగలరు.బంగ్లాదేశ్తో చెన్నైలో జరుగుతున్న తొలి టెస్టు మ్యాచ్లో శుభ్మన్ గిల్ 3వ స్థానంలో ఉన్నాడు. విరాట్ కోహ్లీ 4వ స్థానంలో ఉంటాడు. వికెట్ కీపర్ బ్యాట్స్మెన్ రిషబ్ పంత్కు 5వ ర్యాంక్లో అవకాశం లభించవచ్చు. రిషబ్ పంత్ వికెట్ కీపర్ పాత్రలో కనిపించనున్నాడు. ఇటువంటి పరిస్థితిలో, వికెట్ కీపర్ బ్యాట్స్మెన్ ధృవ్ జురెల్ ప్లేయింగ్ ఎలెవన్లో కూర్చోవలసి ఉంటుంది. కెప్టెన్ రోహిత్ శర్మ ధృవ్ జురెల్ను బలవంతంగా త్యాగం చేయవలసి వస్తుంది.బంగ్లాదేశ్తో చెన్నై వేదికగా జరగనున్న తొలి టెస్టు మ్యాచ్లో 6వ నంబర్లో బ్యాటింగ్ చేసే బాధ్యతను కేఎల్ రాహుల్కి అప్పగించారు. కేఎల్ రాహుల్ స్పెషలిస్ట్ బ్యాట్స్మెన్గా ఆడనున్నాడు. ఇటువంటి పరిస్థితిలో, సర్ఫరాజ్ ఖాన్ ప్లేయింగ్ ఎలెవన్ నుంచి బెంచ్కే పరిమితం కావాల్సి ఉంటుంది. కెప్టెన్ రోహిత్ శర్మ సర్ఫరాజ్ ఖాన్ను పక్కన పెట్టవచ్చు.బంగ్లాదేశ్తో చెన్నైలో జరగబోయే తొలి టెస్టు మ్యాచ్లో ఆల్రౌండర్ రవీంద్ర జడేజా 7వ నంబర్లో బ్యాటింగ్కు దిగి, బంతితో పాటు బ్యాట్తోనూ టీమ్ఇండియాకు బలం చేకూర్చాడు. ప్లేయింగ్ ఎలెవన్లో కుల్దీప్ యాదవ్, రవిచంద్రన్ అశ్విన్లకు అవకాశం ఇవ్వవచ్చు. డేంజరస్ స్పిన్ బౌలింగ్లో కుల్దీప్ యాదవ్, రవిచంద్రన్ అశ్విన్ నిష్ణాతులు. అక్షర్ పటేల్ ప్లేయింగ్ 11 నుంచి తప్పుకోవాల్సి రావొచ్చు.బంగ్లాదేశ్తో చెన్నైలో జరగనున్న తొలి టెస్టు మ్యాచ్లో మహ్మద్ షమీ, మహ్మద్ సిరాజ్లు ఫాస్ట్ బౌలర్లుగా టీమ్ ఇండియా ప్లేయింగ్ ఎలెవన్లో చోటు దక్కించుకున్నారు. ఫాస్ట్ బౌలర్లు ఆకాష్ దీప్, ఖలీల్ అహ్మద్, అర్ష్దీప్ సింగ్ (జట్టులో ఎంపికైతే) ప్లేయింగ్ ఎలెవన్లో స్థానం పొందలేరు. బంగ్లాదేశ్తో తొలి టెస్టులో భారత్ ప్రాబబుల్ ప్లేయింగ్ 11.. రోహిత్ శర్మ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, శుభ్మన్ గిల్, విరాట్ కోహ్లీ, రిషబ్ పంత్ (వికెట్ కీపర్), కెఎల్ రాహుల్, రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, రవిచంద్రన్ అశ్విన్, మహ్మద్ షమీ, మహ్మద్ సిరాజ్.

# ద్రవిడ్ కొడుకు కళ్లు చెదిరే సిక్సర్



టీమిండియా మాజీ హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ తనయుడు సమిత్ ద్రవిడ్ కళ్లు చెదిరే సిక్సర్తో ఆకట్టుకున్నాడు. కర్ణాటక క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న మహారాజా ట్రోఫీలో మైసూర్ వారియర్స్కు ప్రాతినిథ్యం వహిస్తున్న సమిత్.. బెంగళూరు బ్లాస్టర్స్తో శుక్రవారం జరిగిన తమ రెండో మ్యాచ్లో భారీ సిక్సర్ కొట్టాడు. వర్షం అంతరాయం కలిగించిన ఈ మ్యాచ్లో మైసూర్ వారియర్స్ ముందుగా బ్యాటింగ్ చేసి నిర్ణీత 18 ఓవర్లలో 6 వికెట్లకు 182 పరుగులు చేసింది. ఎస్యూ కార్తీక్, సీఏ కార్తీక్ నిలకడగా ఆడారు. ఎస్యూ కార్తీక్ ఔటైన అనంతరం క్రీజులోకి వచ్చిన సమిత్ ద్రవిడ్.. జ్ఞానేశ్వర్ నవీన్ వేసిన ఏడో ఓవర్లో భారీ సిక్సర్ కొట్టాడు. ఈ ఓవర్ నాలుగో బంతిని నవీన్.. ఔట్ సైడ్ ఆఫ్ స్టంప్ దిశగా షార్ట్ పిచ్ బాల్గా వేయగా.. సమిత్ లెగ్ సైడ్ అద్భుతంగా సిక్సర్ తరలించాడు. ఈ సిక్సర్కు అభిమానులతో పాటు ఆటగాళ్లు అవాక్కయ్యారు. కానీ ఆ మరుసటి బంతికే సమిత్ ఔటయ్యాడు. మొత్తం ఏడు బంతుల్లో ఏడు పరుగులే చేశాడు. ప్రస్తుతం సమిత్ ద్రవిడ్ సిక్సర్కు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్గా మారింది. తండ్రికి తగ్గ తనయుడని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. అతి త్వరలోనే సమిత్ ద్రవిడ్ టీమిండియాకు ఆడుతారని జోస్యం చెబుతున్నారు. అనంతరం బెంగళూరు బ్లాస్టర్స్.. ఐదు బంతులు మిగిలి ఉండగానే విజయాన్నందుకుంది. సమిత్ ద్రవిడ్.. ఈ టోర్నీ వేలంలో రూ. 50 వేల బేస్ ప్రైజ్కు అమ్ముడుపోయాడు. రెండు మ్యాచ్ల్లో వరుసగా 7 పరుగులే చేసి నిరాశపరిచాడు

# అన్యాయం జరిగిన కార్మికునికి రావలసిన వేతనం ఇప్పించిన

**-బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్**




**కుత్బుల్లాపూర్ తరంగాలు** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాంధీనగర్ ఇండస్ట్రీ ఏరియాలో "ఓసియన్ ఫార్మా కూల్ ప్రైవేట్ లిమిటెడ్" కంపెనీలో కార్మికుడు లింగారెడ్డి గత కొన్ని సంవత్సరాలుగా నుండి పని చేయడం జరుగుతుంది. ఓసియన్ ఫార్మా కూల్ ప్రైవేట్ లిమిటెడ్ కాంట్రాక్టర్ శంకర్ రావు, ఏదో రకంగా ఇబ్బంది పెడుతూ డ్యూటీ నుంచి తీసివేయడం జరిగింది. లింగారెడ్డి అనే కార్మికుడికి రావలసిన మే నెల వేతనం ఇవ్వకుండా, ఇబ్బంది పెడుతూ నిర్లక్ష్యం చేస్తూ కార్మికునికి వేత్తనం ఇవ్వకుండా ఇబ్బంది పెడుతూ పంపించేవారు, కార్మికునికి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి కార్మికుల ద్వారా తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అతని గురించి తెలుసుకొని రవిసింగ్ ఆఫీస్ వద్దకు వెళ్లి కార్మికునికి జరిగిన అన్యాయం చెప్పుకున్నారు, ఆ తర్వాత వెంటనే స్పందించిన, రవిసింగ్ హుటాహుటిన, 'ఓసియన్ ఫార్మా కూల్ ప్రైవేట్ లిమిటెడ్, కంపెనీ దగ్గరికి వెళ్లి కాంట్రాక్టర్ శంకర్ రావు మరియు యజమాన్యంతో మాట్లాడి కార్మికునికి రావలసిన వేతనం గురించి పలుమార్లు చర్చించి, కార్మికుడు లింగారెడ్డి కి రావాల్సిన మే నెల వేతనం ఇప్పించడం జరిగింది. కార్మికుడు లింగారెడ్డి మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి మా తరపున, మా కుటుంబ సభ్యుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.


# ఘనంగా జహంగీర్ జన్మదిన వేడుకలు



**కుత్బుల్లాపూర్ తరంగాలు** సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సయ్యద్ జహంగీర్ జన్మదిన కార్యక్రమంలో పాల్గొన్నారు కేకేసి స్ట్రీట్ వెండర్స్ స్టేట్ జనరల్ సెక్రెటరీ జాకీర్ కుత్బుల్లాపూర్ సర్కిల్ కానిస్టెన్సీ కేకేసి స్ట్రీట్ వెండర్స్ ప్రెసిడెంట్ పీ. ఈశ్వర్ రావు గారుమరియు జనరల్ సెక్రెటరీ ఎం.నాగార్జున రావు మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు డి.వెంకటేశ్వరరావు పాల్గొనడం జరిగినది.

## స్పోర్ట్స్

# రిటైర్మెంట్ పై వినేశ్ ఫోగట్ యూటర్న్..!



వినేష్ ఫోగట్ పారిస్ ఒలింపిక్స్లో పతకం సాధించేందుకు ఒక అడుగు దూరంలో పోయింది. ఫైనల్కు ముందు 100 గ్రాములు ఎక్కువ బరువు కలిగి ఉండటం వల్ల ఆమెపై అనర్హత వేటు వేశారు. దీంతో.. వినేశ్ ఫైనల్ ఆడలేకపోయింది. ఫైనల్ కు ముందు రోజు రాత్రి బరువు తగ్గేందుకు ఎన్ని ప్రయత్నాలు చేసినా ఫలితం లేకుండాపోయింది. బరువు తగ్గేందు కోసం రక్తం తీశారు. జుట్టు కత్తిరించారు. చాలా గంటలు వ్యాయామం చేసింది. అయినప్పటికీ.. 100 గ్రాములు ఎక్కువగానే ఉంది. దీంతో.. ఒలింపిక్స్లో పతకం సాధించాలనే తన కల చెదిరిపోయిన తర్వాత వినేశ్ రిటైర్మెంట్ ప్రకటించింది. అయితే.. తాజాగా వినేశ్ ఫోగట్ తన రిటైర్మెంట్ పై శుభవార్త చెప్పింది. తన ప్రయాణంలో తనకు మద్దతుగా నిలిచిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపుతూ, శుక్రవారం సోషల్ మీడియాలో ఒక పోస్ట్ చేసింది. రెజ్లింగ్లో పునరాగమనం చేయబోతున్నట్లు ఒక హింట్ ఇచ్చింది. 2032 వరకు ఆడాలనుకున్నట్లు వినేశ్ చెప్పింది. వినేష్ తన సోషల్ మీడియా పోస్ట్లో "నా టీమ్కి, నా తోటి భారతీయులకు మరియు నా కుటుంబానికి, మేము పని చేస్తున్న, సాధించాలనుకున్న లక్ష్యం అసంపూర్తిగా మిగిలిపోయినట్లు అనిపిస్తుంది. ఎప్పటికీ ఇలా జరగదు. అన్ని విషయాలు ఎప్పుడు ఒకేలా ఉండకపోవచ్చు. నేను 2032 వరకు ఆడగలుగుతాను, నాలో పోరాటం, కుస్తీ ఎప్పుడూ ఉంటుంది." అని పోస్ట్ లో పేర్కొంది.



## మాస్ హీరోగా కనిపించడమే ఇష్టం అంటున్ననాని

పక్కింటి కుర్రాడిలా కనిపించే నాని అష్టా చమ్మా చిత్రంతో హీరోగా పరిచయమయ్యాడు. ఆ తరువాత, ఈగ చిత్రంతో ఏకంగా దర్శకధీరుడు రాజమౌళి చిత్రంలో నటించే ఛాన్స్‌ను కొట్టేశాడు. ఆ తరువాత నానికి వెనుతిరిగి చూసుకోవాల్సిన అవసరం లేదు. ఎవడే సుబ్రమణ్యం, భీమిలి కబడ్డి జట్టు, అలా మొదలైంది, పిల్లా జమిందార్ భలే భలే మగాడివోయ్,జెర్సీ, నేనులోకల్, ఎమ్‌సీఎ, నిన్నుకోరి, శ్యామ్ సింగరాయ్, దసరా వంటి విజయాలను తన ఖాతాలో వేసుకున్నాడు.ఆయన ప్రస్తుతం వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో సరిపోదా శనివారం చిత్రంలో నటిస్తున్నాడు.. ఈ నెలలోనే ఆ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే నేచురల్‌స్టార్‌గా పక్కింటి కుర్రాడిగా కనిపించే నానికి లవ్‌స్టోరీస్, ఫ్యామిలీఎంటర్‌టైనర్ చిత్రాలే ఇప్పటి వరకు హిట్స్‌ను తీసుకొచ్చాయి. అయితే నానికి మాత్రం తను మాస్ హీరోగా మాస్ ఎంటర్‌టైనర్ సినిమాలు చేయాలని కోరిక. అందుకే ఆ తరహా సినిమాలు వీ, దసరా, శ్యామ్ సింగరాయ్ చిత్రాలను చేసి తన కోరిక తీర్చుకున్నాడు. అయితే ఆ చిత్రాలు నానికి అంతగా సంతృప్తి నివ్వలేదు. అందుకే సరిపోదా శనివారం తరువాత వరుసగా మూడు మాస్ సినిమాల్లో నాని కనిపించబోతున్నాడు. ప్రస్తుతం హిట్ 2 చిత్రంలో అర్జున్ సర్కార్‌గా కనిపిస్తున్న నాని త్వరలో మరో రెండు చిత్రాల్లో మాస్ అవతార్‌లో కనిపించబోతున్నాడు. దసరా దర్శకుడు శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో ఓ మాస్ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌లో నటిస్తున్న నాని ఆ తరువాత సుజిత్ దర్శకత్వంలో ఓ సినిమా చేయడానికి అంగీకరించాడు. ప్రస్తుతం సుజిత్ పవన్‌కళ్యాన్‌తో ఓజీ అనే చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాడు. ఈ సినిమా తరువాత నానితో చేయబోయే సినిమా వుంటుంది. అయితే ఈ చిత్రంలో నాని ఫెరోషియాస్, యాంగ్రిమెన్‌గా ఫుల్ మాస్ హీరోగా కనిపించబోతున్నాడట. ఈ విషయాన్ని నానినే ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తెలియజేశాడు. అంతేకాదు తనను ఇలా ఓ మాస్ హీరోగా చూడాలన్న తన అభిమానుల కోరిక కూడా ఈ సినిమాతో తీరబోతుందని అంటున్నాడు నాని.



## ప్రభాస్‌తో హను రాఘవపూడి మూవీ

### పూజాకార్యక్రమాలతో ప్రారంభం

వరుస విజయాలతో జోష్ మీదున్న ప్రభాస్ తర్వాత సినిమాను ప్రారంభించారు. హను రాఘవపూడి దర్శకత్వంలో ఆయన హీరోగా రానున్న సినిమా మొదలైంది. నేడు పూజా కార్యక్రమాలతో దీన్ని ప్రారంభించారు. ఈ విషయాన్ని తెలుపుతూ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీస్ ఓ పోస్ట్ పెట్టింది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలను అభిమానులు షేర్ చేస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన మరిన్ని వివరాలను ప్రకటించనున్నారు. పూర్తిస్థాయి పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా ఇది రానుంది. ఇప్పటికే విశాల్ చంద్రశేఖర్ ఈ చిత్రం కోసం మూడు పాటలు కూడా కంపోజ్ చేసినట్లు హను రాఘవపూడి ఓ సందర్భంలో తెలిపారు. పాన్ ఇండియా స్థాయిలో ఇది తెరకెక్కనుంది. తాజాగా దీనికి సంబంధించిన టైటిల్ కూడా సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ చిత్రానికి 'ఫౌజీ' అనే పేరును పరిశీలిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇక ఈ చిత్రంలో హీరోయిన్‌గా మృణాల్‌ను తీసుకుంటున్నట్లు వచ్చిన రూమర్స్‌ను ఆమె ఇటీవలే ఖండించారు. 'మీ ఊహాగానాలకు ఫుల్‌స్టాప్ పెడుతున్నందుకు క్షమించండి. నేను ఈ ప్రాజెక్ట్‌లో లేను' అని పేర్కొన్నారు. దీంతో రూమర్‌కు చెక్ పడింది. మరి ఇందులో ప్రభాస్ సరసన ఎవరు కనిపిస్తారో అని ఆయన అభిమానులు ఆశగా ఎదురుచూస్తున్నారు.

## మెల్‌బోర్న్ ఫిలిం ఫెస్టివల్‌కు రామ్‌చరణ్

### -14 ఏళ్ల తరవాత రావడం ఆనందంగా ఉందని వ్యాఖ్య



ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్ వేదికగా జరుగుతోన్న 'ది ఇండియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ మెల్‌బోర్న్'కు గౌరవ అతిథిగా రామ్‌చరణ్ హాజరయ్యారు. భారతీయ చలనచిత్ర పరిశ్రమకు చేసిన సేవలకుగాను 'ఆర్ట్ అండ్ కల్చర్ బ్రాండ్ అంబాసిడర్'గా అంతర్జాతీయ వేదికపై అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 'ఆరెంజ్' రోజులను గుర్తుచేసుకున్నారు. 14 ఏళ్ల క్రితం 'ఆరెంజ్' సినిమా కోసం ఆస్ట్రేలియాలోని ఈ ప్రదేశానికి వచ్చాను. అది నా మూడో చిత్రం. 30 రోజులు చిత్రీకరణ ఇక్కడే జరిగింది. షూటింగ్ పూర్తయి భారత్‌కు వెళ్లే సమయంలో భావోద్వేగానికి గురయ్యాను. ఇక్కడి ప్రజల ప్రేమను, ఆ రోజులను ఎప్పటికీ మర్చిపోలేను. అప్పటి కంటే ఇప్పుడు ఎక్కువ మంది ఇండియన్స్ ఇక్కడ కనిపిస్తున్నారు. నా హోం టౌన్‌కు వచ్చినట్లు అనిపిస్తోంది. మీ అందరినీ చూస్తుంటే ఆనందంగా ఉంది. భారతీయ చిత్రపరిశ్రమ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకోవడం సంతోషంగా ఉంది. మీ అందరి వల్లే ఇది సాధ్యమైంది. ఈ ఈవెంట్ ఎప్పటికీ ప్రత్యేకమే' అని చెప్పారు. ఆస్ట్రేలియాలో మన జాతీయ జెండాను ఎగురవేసిన రామ్ చరణ్.. అక్కడ అభిమానులతో కలిసి ఫొటోలు దిగారు. వాళ్లతో కలిసి సరదాగా సమయాన్ని గడిపారు. ప్రస్తుతం ఈ హీరో 'గేమ్ ఛేంజర్' తో బిజీగా ఉన్నారు. శంకర్ దర్శకత్వంలో ఇది రానుంది. పొలిటికల్, యాక్షన్ నేపథ్యంలో సాగే పవర్‌ఫుల్ కథాంశంతో సిద్ధమవుతోంది. ఇందులో రామ్ చరణ్ ద్విపాత్రాభినయంలో కనిపించనున్నట్లు సమాచారం. డిసెంబర్‌లో ఇది ప్రేక్షకుల ముందుకు రానుంది.

## ప్రేమలో పడ్డ మృణాల్ ఠాకూర్..



ఈమధ్యకాలంలో సినిమా ఇండస్ట్రీలో ప్రేమలు, పెళ్లిళ్లు జోరుగా జరుగుతున్నాయి. స్టార్ హీరోలు, హీరోయిన్స్ పెళ్లిళ్లు చేసుకుంటూ కొత్త జీవితాన్ని మొదలు పెడుతున్నారు. ఇక ఇప్పుడు మరో యంగ్ బ్యూటీ కూడా ప్రేమలో పడిందని తెలుస్తోంది. ఆ బ్యూటీ ఎవరో కాదు మృణాల్ ఠాకూర్. సీరియల్స్ నుంచి సినిమాలోకి వచ్చిన హీరోయిన్స్‌లో మృణాల్ ఠాకూర్ ఒకరు. హిందీలో సీరియల్స్ నుంచి ఇండస్ట్రీలోకి వచ్చిన ఈ అమ్మడు. బాలీవుడ్‌లో వరుసగా సినిమాలు చేసి పాపులర్ అయిన ఈ చిన్నది. హిందీలో జెర్సీ సినిమా రీమేక్ లో నటించి ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇక తెలుగులో హనురాఘవాపుడి దర్శకత్వంలో ఈ చిన్నది సీతారామం అనే సినిమాతో హీరోయిన్ గా పరిచయం అయ్యింది. దుల్కర్ సల్మాన్ హీరోగా నటించిన ఈ సినిమా సూపర్ హిట్ గా నిలిచింది. సీతారామం సినిమాతో ఈ చిన్నది తెలుగు ప్రేక్షకులకు బాగా దగ్గరైంది. తొలి సినిమాతోనే ప్రేక్షకులకు దగ్గరయింది. ఆతర్వాత తెలుగులో వరుస సినిమాలు చేస్తూ బిజీగా మారింది. సీతారామం సినిమా తర్వాత నేచురల్ స్టార్ నాని హీరోగా నటించిన హాయ్ నాన్న సినిమాలో నటించింది. ఈ సినిమా కూడా సూపర్ హిట్ అయ్యింది. ఆతర్వాత ఫ్యామిలీ స్టార్ సినిమా చేసింది. కానీ ఈ సినిమా ఫ్లాప్ అయ్యింది వేణు స్వామి ఇక ఇప్పుడు ఈ చిన్నది క్రేజీ ఆఫర్స్ అందుకుంటుంది. ఇదిలా ఉంటే సోషల్ మీడియాలో ఈ చిన్నది చాలా యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటోంది. నిత్యం సోషల్ మీడియాలో బోల్డ్ ఫొటో షూట్‌తో కుర్రకారుకు పిచ్చెక్కిస్తుంది. తాజాగా మృణాల్ తన ఎక్స్ (ట్విట్టర్)లో ఓ ఆసక్తికర పోస్ట్ షేర్ చేసింది. తాజాగా తన ట్విట్టర్ ఎక్స్ ఖాతాలో లవ్ సింబల్‌ని షేర్ చేసింది. దాంతో ఈ అమ్మడు ఎప్పుడూ లేనివిధంగా లవ్ సింబల్ షేర్ చేయడం ఏంటా అని అభిమానులు షాక్ అవుతున్నారు. మృణాల్ ఠాకూర్ ఎవరితోనో ప్రేమలో పడింది.. అందుకే ఆ లవ్ సింబల్ షేర్ చేసిందని అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. నిజంగా మృణాల్ ప్రేమలో పడిందా.? హీరోతో ప్రేమలో పడిందా.? లేక ఏదైనా బిజినెస్ మాన్ తో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మరి దీని పై మృణాల్ క్లారిటీ ఇస్తుందేమో చూడాలి.




## 22 నుంచి ఓటిటిలోకి కల్కి

ప్రభాస్ కథానాయకుడిగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'కల్కి 2898 ఏడీ' బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచిన ఈ చిత్రం ఓటీటీలోకి ఎప్పుడు వస్తుందా అని ప్రభాస్ అభిమానులతో పాటు సినీ ప్రియులంతా ఎదురుచూస్తున్నారు. తాజాగా దీనికి సంబంధించి అధికారికంగా ఓ ప్రకటన వెలువడింది. ఆగస్టు 22 నుంచి దీని హిందీ వెర్షన్ నెట్‌ఫ్లిక్స్ వేదికగా ప్రసారం కానుంది. ఇక ఇదే తేదీ నుంచి తెలుగు, తమిళంతో సహా మిగతా భాషల్లోనూ అమెజాన్ ప్రైమ్ వేదికగా అందుబాటులోకి రానుంది. కథేంటంటే: కురుక్షేత్రం తర్వాత ఆరు వేల ఏళ్లకు మొదలయ్యే కథ ఇది. భూమిపై తొలి నగరంగా పురాణాలు చెబుతున్న కాశీ, అప్పటికి చివరి నగరంగా మిగిలి ఉంటుంది. భూమిపై ఉన్న అన్ని వనరులను పీల్చేసి స్వర్గంలాంటి కాంప్లెక్స్‌ని నిర్మించి పాలిస్తుంటాడు సుప్రీం యాస్కిన్ (కమల్‌హాసన్). కాశీలో బౌంటీ ఫైటర్ అయిన భైరవ (ప్రభాస్) యూనిట్స్‌ని సంపాదించి కాంప్లెక్స్‌కి వెళ్లి అక్కడ స్థిరపడిపోవాలనే ప్రయత్నాల్లో ఉంటాడు. సుప్రీం యాస్కిన్ తలపెట్టిన ప్రాజెక్ట్ కె కోసం, కాంప్లెక్స్ సైన్యం కాశీకి వచ్చి గర్భం దాల్చే అవకాశాలున్న అమ్మాయిల్ని కొనుగోలు చేసుకుని వెళుతూ ఉంటుంది. అలా ఎంతోమంది అమ్మాయిల్ని ప్రాజెక్ట్-కె కోసం గర్భవతుల్ని చేసి, వారి నుంచి సీరమ్ సేకరిస్తూ ప్రయోగాలు చేపడుతుంటారు. అలా సుమతి (దీపికా పదుకొణె) కాంప్లెక్స్‌లో చిక్కుకుపోయి గర్భం దాలుస్తుంది. మరోవైపు రేపటి కోసం అంటూ శంబల ప్రజలు ఎన్నో త్యాగాలు చేస్తూ ఓ తల్లి కోసం ఎదురు చూస్తుంటారు. ఆ తల్లి సుమతి అని నమ్ముతారు. మరి ఆమెని కాంప్లెక్స్ ప్రయోగాల నుంచి ఎవరు కాపాడారు? చిరంజీవి అయిన అశ్వత్థామకీ, భైరవకీ సంబంధం ఏమిటి?సుప్రీం యాస్కిన్ ప్రాజెక్ట్ – కె లక్ష్యమేమిటి?అన్నది తెలియాలంటే సినిమా చూడాల్సిందే!

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**